# ప్రతి మండలానికి యూరియా సరఫరా చేయాలి

**కలెక్టర్ విజయేంద్ర బోయి ఆదేశం.. జిల్లాకు మరో 529 మెట్రిక్ టన్నుల యూరియా**

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు 24 ప్రభాతవార్త:** జిల్లాకు వచ్చిన యూరియా స్టాక్‌ను అన్ని మండలాలకు సరఫరా చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి వ్యవసాయ అధికారులను ఆదేశించారు. బుధవారం జడ్చర్ల రైల్వేస్టేషన్ గూడ్స్ గోడౌన్ కు వచ్చిన యూరియా రేక్‌లను కలెక్టర్ విజయేందిర బోయి, రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ లు పరిశీలించారు. జిల్లాకు 529 మెట్రిక్ టన్నుల యూరియా వచ్చిందని, రైతులకు ఇబ్బంది లేకుండా డీలర్‌ల ద్వారా సరఫరా చేయాలని సూచించారు. మంగళవారం వచ్చిన 786 మెట్రిక్ టన్నుల యూరియాను జిల్లాలో అన్ని మండలాలలో పంపిణీ చేసినట్లు, రెండు రోజులుగా 1315 మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఇంకా 1500 మెట్రిక్ టన్నుల యూరియా జిల్లా కు 4,5 రోజుల్లో రానుందని, రైతులు ఎటువంటి ఆందోళన చెందవద్దని, స్టాక్ వచ్చిన విధంగా ఎప్పటికప్పుడు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



గూడ్స్ రైలులో జడ్చర్ల రైల్వే స్టేషన్‌కు వచ్చిన యూరియాను పరిశీలిస్తున్న కలెక్టర్

మహబూబ్‌నగర్



వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగుళాంబ గద్వాల / నారాయణపేట



దేవిశరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మూడో రోజు ఐదో శక్తిపీఠం జోగుళాంబ ఆలయంలో అమ్మవారు భక్తులకు చంద్ర గంట దేవీగా దర్శమిచ్చారు.
( అలంపూర్ , సెప్టెంబరు 24, ప్రభాతవార్త )

## ఉచితంగా
# ఇసుక సరఫరా



ఇండ్ల లబ్ధిదారులతో మాట్లాడుతున్న కలెక్టర్ విజయేందిర బోయి

- ప్రభుత్వ డిజైన్ ప్రకారం ఇండ్ల నిర్మాణం చేపట్టాలి
- మల్లెబోయిన్‌పల్లిలో ఇండ్లను పరిశీలించిన కలెక్టర్ విజయేంద్ర బోయి

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు 24 ప్రభాతవార్త:** ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు ఇంటి నిర్మాణం పనులు త్వరగా పూర్తి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయేంది బోయి అన్నారు. బుధవారం జడ్చర్ల మండలం మల్లెబోయిన పల్లి, మాచారం గ్రామంలలో గల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల ప్రగతిని పరిశీలించారు. మల్లెబోయిన పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద 70 ఇండ్లు మంజూరు అయి వివిధ దశలలో నిర్మాణంలో ఉన్నట్లు అధికారులు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఇందిరమ్మ గృహ లబ్ధిదారులతో మాట్లాడారు. లబ్ధిదారురాలు యాదమ్మతో మాట్లాడుతూ ఎన్ని చదరపు అడుగులలో ఇంటి నిర్మాణం చేసుకున్నారు? అని కలెక్టర్ అడిగారు. 446 చదరపు అడుగులలో నిర్మాణం చేసుకుంటున్నట్లు లబ్ధిదారులు తెలిపారు. ఇల్లు కట్టడానికి దశలవారీగా డబ్బులు వచ్చాయా? అని కలెక్టర్ అడిగారు. రెండుసార్లు వచ్చినట్లు తెలిపారు. ఇల్లు మొత్తం పూర్తి కావడానికి ఎంత ఖర్చు అవుతుందని అని అడిగారు. రూ.12 లక్షలు అవుతుందని ఆమె కలెక్టర్‌కు తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు వచ్చిన లబ్ధిదారులు ప్రభుత్వం సూచించిన డిజైన్ ప్రకారం నిర్మించుకోవాలని తెలిపారు. ప్రభుత్వం ఇసుక ఉచితంగా సరఫరా చేస్తుందని తెలిపారు. తొందరగా ఇంటి నిర్మాణం పూర్తి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ చెప్పారు. ఇంటి నిర్మాణం దశల ఆధారంగా ప్రభుత్వం బిల్లులు చెల్లిస్తుంది అని తెలిపారు. యాదమ్మ ఇంటిని పరిశీలించి. అక్కడినుండి లబ్ధిదారులు అంజమ్మ ఇంటి దగ్గరికి వెళ్ళింది. ఇప్పటివరకు మాకు బేస్మెంట్ కంప్లీట్ అయింది డబ్బులు రాలేదు అని కలెక్టర్‌కు తెలిపారు. పంచాయతీ కార్యదర్శి, గృహ నిర్మాణ శాఖ అధికారులు పరిశీలించాలని తెలిపారు. అనంతరం అలివేలమ్మ ఇంటి దగ్గరికి చేరుకుని స్లాబ్ వరకు పూర్తిగా అయినా ఇంటి నిర్మాణంను కలెక్టర్ పరిశీలించారు. బిల్లులు వచ్చాయా? అని అడిగారు. ఇప్పటివరకు రెండు బిల్లులు పడ్డాయి మూడవ బిల్లు రాలేదు అని ఆమె కలెక్టర్‌కు తెలిపారు. ఇల్లు ఎవరు కడుతున్నారు, ఏ మేస్త్రీ కడుతున్నారు అని కలెక్టర్ అడిగారు. నా ఇల్లు నేనే కట్టుకుంటున్నా అని లబ్ధిదారులు చెప్పారు. అనంతరం మాచారం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామానికి మొత్తం ఎన్ని ఇండ్లు మంజూరు చేశారు? ఇప్పటివరకు ఎన్ని ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభం చేశారు? అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రారంభం కాని ఇండ్లను త్వరగా ప్రారంభించేలా చూడాలని ఆదేశించారు. లబ్ధిదారుల అకౌంట్లో డబ్బులు జమయ్యాయా అని అడిగి తెలుసుకున్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

# సీఎంఆర్ రైస్‌ను 100 శాతం అందించాలి

- కలెక్టరేట్‌లో రైస్ మిల్లర్లతో సమావేశం..
- నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ పి.అమరేందర్ సమక్షంలో రైస్ మిల్లర్లతో పాటు పౌరసరఫరాల శాఖాధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఖరీఫ్ 2024-25 మరియు రబీ 2024-25 సీజన్లలో రైస్ మిల్లర్ల ద్వారా సీఎంఆర్ (కస్టమ్ మిల్లింగ్ రైస్) అందజేయడంపై, అలాగే రాబోయే ఖరీఫ్ 2025-26 సీజన్ ఏర్పాట్లపై చర్చ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాబోయే ఖరీఫ్ 2025-26 సీజన్‌కు సంబంధించి ప్రతి మిల్లర్ తమ మిల్లింగ్ సామర్థ్యానికి అనుగుణంగా బ్యాంకు గ్యారంటీ తప్పనిసరిగా -మిగతా4లో..



రైస్ మిల్లులను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్

# రైస్ మిల్లుల ఆకస్మిక తనిఖీ

**శ్రీరంగాపూర్, సెప్టెంబరు 24 ప్రభాతవార్త :** పౌర సరఫరాల శాఖ, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ బుధవారం శ్రీరంగాపూర్ మండలంలో పలు రైస్ మిల్లులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలలో ఆయన వెంట జిల్లా మేనేజర్ (సిఎస్) జగన్మోహన్, డిసిఎస్ఓ కాశి విశ్వనాధ్, తహసిలానదర్ రాజు, డిటి ఎన్ఫోర్స్‌మెంట్, శ్రీరంగాపూర్ తహసిల్దార్ రాజు, ఆర్ఐ రాధాకృష్ణ అధికారులు పాల్గొన్నారు. ఖరీఫ్ 2024, 2025, రబి 2024, 2025 సీజన్లకు సంబంధించిన కష్టమ్ మిల్లింగ్ రైస్ (సిఎంఆర్) డెలివరిని వెంటనే పూర్తిచేయాలని అదనపు కలెక్టర్ మిల్లుల యజమానులను ఆదేశించారు. ఆల్ అజీజ్ (నగరాల) రైస్ మిల్లు, లక్ష్మి వారాహి -మిగతా4లో..



ఆసుపత్రి ఎదుట నిరసన తెలుపుతున్న దృశ్యం

## ప్రాణం ఖరీదు
# పది లక్షలు..?

- వైద్యం కోసం వెళితే..ప్రాణం పోయింది..
- కడుపునొప్పి అని వస్తే కాటికి పంపారు..
- అంబులెన్స్‌లో వేరే దవాఖానకు పంపే ప్రయత్నం
- గుర్తించి అడ్డుకున్న బాధిత కుటుంబ సభ్యులు..
- వనపర్తి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో ఘటన

**వనపర్తి క్రైమ్, సెప్టెంబరు 24, ప్రభాతవార్త:** కడుపు నొప్పి వస్తుందని దవాఖానకు వెళ్తే..ప్రాణం పోయిన ఘటన వనపర్తి జిల్లా కేంద్రంలోని మల్టీ స్పెషాలిటీ దవాఖానలో చోటుచేసుకున్నది. మృతుని కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం..బాల్‌నగర్ కాలనీకి చెందిన ఎల్లప్ప కుమార్ (37) కడుపునొప్పితో దవాఖానలో చేరారు. అడ్మిట్ అవుతున్న సందర్భంలో సాధారణ ట్రీట్మెంట్ ఇచ్చారని,రెండో రోజు రాత్రి కొన్ని రకాల టెస్టులు చేయించాలని వైద్యులు చెప్పినట్లు తెలిపారు. పరీక్షల రిపోర్టులు సాధారణంగా ఉన్నట్లు నిర్ధారణ అయిందని డాక్టర్లు వెల్లడించారు. బుధవారం ఉదయం వ్యాధిగ్రస్తుడికి సిటీ స్కానింగ్ తీయాలని సూచించారు. ఇంతలోనే అకస్మాత్తుగా ఎల్లప్ప మృతి చెందడంతో కుటుంబీకులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. వైద్యుల నిర్లక్ష్యం వల్లే పేషెంట్ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. రోగి పరిస్థితి ఎప్పటికప్పుడు పర్యవేక్షించి, మానిటరింగ్ చేసి ఉంటే బతికేవాడని, మెరుగైన చికిత్స అందించకపోవడం వల్ల నిర్లక్ష్యం కారణంగానే మృతి చెందాడని బాధితులు చెబుతున్నారు. ఇదిలా ఉండగా -మిగతా4లో..



మృతుడు ఎల్లప్పకుమార్

# ప్రజలకు మెరుగైన సేవలందించండి

**అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ**

**ఉప్పునుంతల, సెప్టెంబరు 24 ప్రభాతవార్త :** వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించాలని టిపిసిసి ఉపాధ్యక్షుడు, నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ సూచించారు. బుధవారం మండల కేంద్రమైన ఉప్పునుంతల సామాజిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా వైద్యులకు పలుసూచనలు, సలహాలు అందించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి విద్య, వైద్యం కోసం కృషి చేస్తున్నారని, త్వరలోనే పూర్తిస్థాయి సేవలు అందించే విధంగా సిబ్బందిని నియమించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఉన్న డాక్టర్లు సమయాన్ని కేటాయించి వచ్చిన రోగులకు సకాలంలో వైద్యమందించి మంచి గుర్తింపు తీసుకురావాలని వైద్యులకు సూచించారు. 30పడకల ఆసుపత్రికి అన్ని విభాగాల వైద్యులను రాష్ట్ర వైద్యశాఖ మంత్రి దామోదర్‌రాజనర్సింహ,వైద్యశాఖ కమిషనర్‌తో మాట్లాడి వైద్యసిబ్బందిని నియమించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

**ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్ ప్రారంభం...**

సామాజిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు సకాలంలో మంచినీరు సౌకర్యం అందించెందుకు కమ్యూనిటీ డెవెలమెంట్ ఫౌండేషన్ వారి సహకారంతో ఏర్పాటుచేసిన ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్‌ను అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరవుతున్న అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణకు హెల్త్ కమ్యూనిటీ సెంటర్ సూపరిండెంట్ డా.వాణి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డా. స్వప్న, వైద్య సిబ్బంది ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్ ప్రారంభం, ఆరోగ్య సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణతో పాటు సామాజిక ఆరోగ్య కేంద్రం సూపరింటెండెంట్ డా. వాణి, డా. స్వప్న, హోమియోపతి డా. శివలీల, ఎంపీడీఓ మోహన్ లాల్, ఇంఛార్జి తహసీల్దార్ పరుష్ నాయక్, మామిళ్ళపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ కమిటీ చైర్మన్ వేముల నరసింహారావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి, మాజీ ఎంపీపీ తిప్పర్తి అరుణ నరసింహారెడ్డి, మాజీ జడ్పీటీసీ అనంత ప్రతాప్ రెడ్డి , వెల్టూరు మాజీ ఎంపీటీసీ రెడ్డి రెడ్డి రంగారెడ్డి, మాజీ సర్పంచులు సీనియర్ న్యాయవాది కర్నె లక్ష్మీనారాయణ, వెంకటేశ్వర్‌రెడ్డి, మల్లారెడ్డి, లక్ష్మయ్య, శ్రీ ఉమామహేశ్వర దేవస్థాన కమిటీ డైరెక్టర్ కట్ట శేఖర్ రెడ్డి, బొల్లె లక్ష్మయ్య, మార్కెట్ డైరెక్టర్ కృష్ణ, సింగిల్ విండో డైరెక్టర్ ఆలూరి శ్రీనివాసులు, మండల యూత్ కాంగ్రెస్ ఇంఛార్జి అంతటి శేఖర్ గౌడ్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మేడమోని భాస్కర్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు సిహెచ్ శ్రీనివాసులు, మండల బీసీ సెల్ అధ్యక్షు డు మడ్డి తిరుపతయ్య గౌడ్, గిరిజన నాయకు లు రతన్ సింగ్, రామదాసు, స్థానికులు కొత్త అచ్యుతా రెడ్డి, పాత్కుల రామచంద్రయ్య, మేకల రామచంద్రయ్య, గోపిరెడ్డి వెంకట్ రెడ్డి, పార్టీ కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



ఆసుపత్రిలో వైద్య సిబ్బంది తో సమీక్ష నిర్వహిస్తున్న ఎమ్మెల్యే వంశీ



అంతర్జాతీయ చేపల ప్రాసెసింగ్ యూనిట్‌కు స్థల పరిశీలన చేసిన కలెక్టర్

## హోల్ సేల్ మార్కెట్‌కు
# స్థల పరిశీలన

**పెబ్బేరు, సెప్టెంబరు 24 ప్రభాతవార్త :** పెబ్బేరు మండలం వై. శాఖాపూర్ గ్రామ శివారులోని సర్వే నెంబరు 163,162,143లో గల పది ఎకరాల ప్రభుత్వ ఖాళీ స్థలాన్ని బుధవారం తహసిల్దార్ మురళి గౌడ్ జిల్లా కలెక్టర్‌కు చూపించారు. అంతర్జాతీయ స్థాయిలో చేపల రవాణా, హోల్ సేల్ మార్కెట్‌యూనిట్‌ను వనపర్తిజిల్లాకు మంజూరుకాగా అందుకు అవసరమైన స్థలాన్ని కలెక్టర్ పరిశీలించారు.అదేవిధంగా మహిళా సంఘాల సభ్యులకు పెట్రోల్‌బంకు ఏర్పాటుకొరకు పెబ్బేరు మండలం తోమాలపల్లి శివారులో జాతీయ రహదారి పక్కన స్థలం పరిశీలించారు.సర్వేనెంబర్ 104లో ఖాళీగా ఉన్న 30 గుంటల ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించారు. మహిళా సంఘాలకు పెట్రోల్ బంక్ లాభదాయకంగా ఉండే విధంగా అనువైన స్థలాన్ని పరిశీలిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.

**ఫర్టిలైజర్ దుకాణాన్ని పరిశీలించిన కలెక్టర్**

రైతులకు అవసరమైన యూరియాను పారదర్శకంగా అందించేందుకు వ్యవసాయ శాఖ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. పెబ్బేరు మున్సిపాలిటీలో మల్లికార్జున ఫర్టిలైజర్ షాపును కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.షాపుకు ఇప్పటివరకు వచ్చిన యూరియా ఎంత రైతులకు అమ్మిన వివరాలను రిజిస్టరు ద్వారా పరిశీలించారు. డిఎపి, పొటాషియం,ఇతర ఎరువులనిల్వలను కలెక్టర్ పరిశీలించారు. యూరియా అవసరం ఉన్న రైతులకు పారదర్శకంగా యూరియా అందించేందుకు వ్యవసాయ అధికారులు ప్రణాళికలు చేసుకోవాలని సూచించారు. పెబ్బేరు, శ్రీరంగాపూర్‌లో ఎరువుల అవసరాల పై వివరాలు తెలుసుకున్నారు. పెబ్బేరు తహసిల్దార్ మురళి గౌడ్, వ్యవసాయ అధికారి షేక్ మున్న, సిబ్బంది కలెక్టర్ వెంట ఉన్నారు.

# పేటలో అట్టహాసంగా బతుకమ్మ సంబరాలు

**ముఖ్య అతిథులుగా హాజరైన కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి**



బతుకమ్మ సంబరాలలో పాల్గొన్న ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్

**నారాయణపేట టౌన్, సెప్టెంబరు 24 ప్రభాతవార్త :** బతుకమ్మ కేవలం పండుగ మాత్రమే కాదు తెలంగాణ అస్తిత్వానికి సంస్కృతికి ప్రతీకగా నిలిచిందని, స్త్రీల ఐక్యతను సామాజిక కలయికను ప్రోత్సహిస్తుందని నారాయణపేట కలెక్టర్ సిక్తా పట్నాయక్, స్థానిక ఎమ్మెల్యే డా. చిట్టెం పర్ణికా రెడ్డి అన్నారు. నారాయణపేట జిల్లా కేంద్రంలో నగర పురపాలిక శాఖ ఆధ్వర్యంలో బారం బావి వద్ద బుధవారం రాత్రి ఏర్పాటు చేసిన బతుకమ్మ సంబరాల వేడుకకు కలెక్టర్, ఎమ్మెల్యే ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తోన్న బతుకమ్మ వేడుకలు ఈ నెల 21 నుంచి 30 వరకు రోజు ఒక్కో ప్రభుత్వ శాఖ ఆధ్వర్యంలో జరుగుతాయని, బుధవారం పురపాలిక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చక్కగా చేశారని ఈ సందర్భంగా కలెక్టర్ అభినందించారు. వేడుకలకు స్థానిక ఎమ్మెల్యే డా. చిట్టెం పర్ణికారెడ్డి ఎంతో ఉత్సాహంతో వచ్చారని, మహిళలంతా కలిసి వేడుకలను ఘనంగా నిర్వహించుకోవాలని కలెక్టర్ కోరారు. ఈ నెల 30న సద్దుల బతుకమ్మ వేడుకలను ఇదే బారం బావి ఆవరణలో అంగరంగ వైభవంగా నిర్వహించుకుందామని చెప్పారు. అందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే డా. చిట్టెం పర్ణికా రెడ్డి మాట్లాడుతూ పూలతో అలంకరించి గౌరీ దేవికి కృతజ్ఞతలు తెలుపుతూ ప్రకృతి సౌందర్యాన్ని ఆస్వాదిస్తూ జరుపుకునే స్త్రీల పండుగే బతుకమ్మ పండుగ అన్నారు. పూలను పూజించే మన సంస్కృతి గొప్పదన్నారు. అనంతరం అక్కడ రకరకాల పూలతో ఎనిమిది అడుగుల ఎత్తులో పేర్చిన బతుకమ్మకు గౌరీ దేవికి, బారం బావిలో గంగాదేవికి కలెక్టర్, ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేసి బతుకమ్మ సంబరాలను ప్రారంభించారు. చిన్నారులు, యువతులు, మహిళలతో కలిసి కలెక్టర్, ఎమ్మెల్యే బతుకమ్మ ఆటలాడి అందరినీ ఉత్సాహ పరిచారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ శివారెడ్డి, డిఆర్డిఓ మొగులప్ప, పురపాలక కమిషనర్ గోల్కొండ నర్సయ్య, డిపిఆర్ఓ రషీద్, ఆర్టీవో మెంబర్ పోషల్ రాజేష్,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు బండి వేణుగోపాల్,సుధాకర్,సరాఫ్‌నాగరాజ్, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు అరుంధతి,జిల్లా మహిళాకాంగ్రెస్ అధ్యక్షురాలు ప్రసన్న కుమారి, నగర మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు శారదా, కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు సలీం, పురపాలక ఇంజినీర్ మహేష్, మేనేజర్ అజీమ్, మెప్మా అధికారి, శివకుమార్ ఆర్పీలు, మహిళా సంఘాల సభ్యులు, యువతులు, చిన్నారులు పాల్గొన్నారు.



బతుకమ్మ సంబరాలలో మహిళలు



మహిళలకు గాజులు అందజేస్తున్న ఎమ్మెల్యే

**మహిళలకు గాజులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే**

ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక ఎమ్మెల్యే డా.చిట్టెం పర్ణికారెడ్డి మహిళా సంఘాల సభ్యులు ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను పరిశీలించారు. ఒక స్టాల్‌లో విక్రయానికి ఉంచిన మట్టి గాజులను చూసిన ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి అన్నిరకాల గాజులను అక్కడున్న మహిళలకు పంపిణీ చేశారు. గాజులు కొన్నందుకుగాను స్టాల్ నిర్వాకురాలికి ఐదు వేల రూపాయలను ఎమ్మెల్యే ఇచ్చారు. ఎమ్మెల్యే చేతుల మీదుగా గాజులు తీసుకున్న మహిళల మోములలో ఎంతో ఆనందం కానవచ్చింది.

## మత్స్యకార సంఘ భవనాలకు

# ఎమ్మెల్సీ బండ సిడిపి నిధులు

**జిల్లా మత్స్యకార సంఘం మాజీ అధ్యక్షుడు మనెమోని సత్యనారాయణ**



ప్రొసీడింగ్స్ పత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్సీ బండ ప్రకాష్

**భూత్పూర్, సెప్టెంబర్24, ప్రభాతవార్త :** భూత్పూర్ మండలంలోని కరివెన, శేర్పల్లి, పోతులమడుగుగ్రామాల మత్స్యకార సంఘ కమ్యూనిటీ అసంపూర్తి భవనాల నిర్మాణాల పూర్తికి ఎమ్మెల్సీ, రాష్ట్ర ముదిరాజ్ మహాసభ అధ్యక్షుడు బండ ప్రకాష్ తన నిధుల నుంచి రు. 15లక్షలు మంజూరు చేశారని జిల్లా మత్స్యకార సంఘం మాజీ అధ్యక్షుడు మనెమోని సత్యనారాయణ తెలిపారు. కరివెన మత్స్య సహకార సంఘానికి రు. 5లక్షలు, శేర్పల్లి(హెచ్) మత్స్య సహకార సంఘానికి రు. 5లక్షలు, పోతులమడుగు గీత పారిశ్రామిక సహకార సంఘానికి రు. 5లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. నిధులకు సంబంధించిన ప్రొసీడింగ్ కాపీలను హైదరాబాద్‌లోని ఎమ్మెల్సీ తన క్యాంపు కార్యాలయంలో తన ఆధ్వర్యంలో ఆయా గ్రామాల సంఘ సభ్యులకు మంజూరు పత్రాలను అందజేసినట్లు మనెమోని తెలిపారు. అమిస్తాపూర్‌లో మత్స్య సహ కార సంఘ అసంపూర్తి కమ్యూనిటీ భవనానికి రు. 10లక్షల నిధులు మంజూరు చేయలని కూడా ఎమ్మెల్సీ బండ ప్రకాష్‌ను కోరినట్లు మనెమోని సత్యనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌సీఎస్ అధ్యక్షుడు ముత్యాల చంద్రశేఖర్, పోతులమడుగు కల్లుగీత సంఘం నాయకులు శ్రీశైలం గౌడ్, రఘునందన్‌గౌడ్, వెంకటేష్‌గౌడ్, సురేందర్ గౌడ్, కరివెన ఎఫ్‌సీఎస్ ఉపాధ్యక్షుడు చెన్నయ్య, ఎఫ్‌సీఎస్ డైరెక్టర్లు రాములు, కాశీ వెంకటేష్ తదితరులు మంజూరు పత్రం అందుకున్నవారిలో ఉన్నారు.

## శివాలయ నిర్మాణానికి విరాళం

**గద్వాల టౌన్ సెప్టెంబర్ 24, ప్రభాతవార్త:** గద్వాల పట్టణంలో నీ నల్లకుంట శివాలయం గుడి పునర్నిర్మాణానికి బీజేపీ నాయకుడు, రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ సంగాల అయ్యపు రెడ్డి 2,51,116/ రూపాయలను విరాళంగా వ్రాసినట్లు శివాలయ నిర్మాణ నిర్వాహకులు తెలిపారు. ఈ నిర్మాణం కొరకు బుధవారం విరాళాల సేకరణలో భాగంగా సంగాల చెట్టుకింద అయ్యపు రెడ్డిని కలువగా వారు రాతి కప్పు పై బండల మీద సేఫ్టీ స్లాబ్ మొత్తం నిర్మాణం చేయిస్తానని, స్లాబు కు అయ్యే ఖర్చు మొత్తం భరిస్తానని చెప్పినట్లు తెలిపారు. ఆ శివుని కృప ఎల్లవేళలా అయ్యపు రెడ్డి తో పాటు వారి కుటుంబ సభ్యులు అందరికీ ఉండాలని కోరుతూ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ విరాళాల సేకరణలో నల్లకుంట శివాలయం కమిటీ చైర్మన్ పులిపాటి వెంకటేష్, ఉపాధ్యక్షులు గుమ్మడం గోపాల్, టీచర్ వెంకట్ రాములు, నల్లారెడ్డి, కోశాధికారి శాసనూరు నాగరాజు శెట్టి, కార్యదర్శి రాజు వాల్మీకి, తదితరులు పాల్గొన్నారు.

## బాలానగర్ పోలీస్ స్టేషన్ సందర్శించిన డిఐజి

**బాలానగర్, సెప్టెంబరు 24 ప్రభాతవార్త :** బాలానగర్ మండలంలోని స్థానిక పోలీస్ స్టేషన్‌ను వార్షిక తనిఖీలలో భాగంగా జోగులాంబ గద్వాల జిల్లా జోన్ 7 రేంజ్ డీఐజీ ఎల్. ఎస్ చౌహన్ సంద ర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసులు క్రమశిక్షణతో, సమయపాలనతో పని చేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. విలేజ్ పోలీస్ ఆఫీసర్లు తమకు కేటాయించిన గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకొని తక్షణమే స్పందించాలని సూచించారు. పోలీస్ స్టేషన్లో రికార్డుల నిర్వహణ, పరిశుభ్రత, కేసుల దర్యాప్తు నాణ్యత పై సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు. జాతీయ రహదారిపై ట్రాఫిక్ నియంత్రిస్తూ, ప్రమాదాలను నివారించాలన్నారు. సైబర్ నేరాలు పెరుగుతున్న దృష్ట్యా, సిబ్బంది ప్రత్యేక శిక్షణ పొందుతూ ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి వెంకటేశ్వర్లు, జడ్చర్ల రూరల్ సిఐ నాగార్జున గౌడ్, ఎస్సైలు లెనిన్, శివానందగౌడ్, శివ నాగేశ్వర్ నాయుడు, ఏఎస్ఐలు సుజ్ఞానం, గోపాల్ రెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



డిఐజి ఎల్ఎస్ చౌహన్‌కు మొక్కను అందజేస్తున్న డిఎస్పి

## పెద్దలు లేని సంసారంలా గ్రామ పంచాయతీలు

**మాజీ ఎమ్మెల్యే యస్.రాజేందర్ రెడ్డి**

**నారాయణ పేట, సెప్టెంబరు 24 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా గ్రామ పంచాయతీల పరిస్థితి దారుణంగా మారిందని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు యస్.రాజేందర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. పాలక వర్గ ప దవీకాలం పూర్తయిన తర్వాత పంచా యతీలకు ప్రభుత్వం నుంచి వచ్చే నిధు లు ఆగిపోవడంతో పల్లెల్లో పాలన గాడి తప్పిందని ఆయన తెలిపారు. ఆరు నెలలుగా పారిశుధ్య కార్మికులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు వేతనాలు పొందలేదని తాము సొంతంగా లక్షల రూపాయలు ఖర్చు చేసి పంచాయతీలను నడిపినా బిల్లులు రావడం లేదని రాజేందర్ రెడ్డి విమర్శిం చారు. జీతాలు రాకపోవడంతో కార్యదర్శులు, కార్మికులు కుటుంబ పోషణలో ఇబ్బందులు పడుతు న్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం పంచాయతీల్లో ట్రాక్టర్లు చెడిపోయినా రిపేరు చేయడానికి డబ్బులు లేకపోవడం వల్ల చెత్త సేకరణ నిలిచిపోయిందన్నారు. వేసవిలో నీటి కోసం ఇబ్బందులు పడ్డ ప్రజలు వానలు మొదలయ్యాక పారిశుధ్య సమస్యలతో కష్టాలు పడుతున్నారని చెప్పారు నిన్న మొన్న కురిసిన వర్షాలకు డ్రైనేజీలు పొంగిపొర్లిపోతున్నా వీధి దీపాలు కాలిపోయినా వాటిని సరిచేసే వారు లేక ప్రజలు చీకట్లోనే జీవనం సాగిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ అమలులోకి తెచ్చి స్థానిక ఎన్నికలు వెంటనే నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు.

## సైబర్ నేరాల పట్ల అవగాహన పెంచుకోవాలి

**నవాబుపేట, సెప్టెంబరు 24 ప్రభాతవార్త :** నేరాలను అరికట్టేందుకు ప్రతీ ఒక్కరూ అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని నవాబుపేట పోలీస్ అధికారి జనార్దన్ అన్నారు. తెలంగాణ పోలీస్, ఆధ్వర్యంలో నిర్వహించిన సైబర్ జాగ్రూక్త కార్యక్రమాలను మండల కేంద్రంలోని పలు ప్రజలకు అవగాహన కల్పించారు. గతంలో దొంగలు ఇళ్లలో చొరబడి ధనం దోచుకుని వెళ్లేవారని, ప్రస్తుతం మోసగాళ్లు సైబర్ నేరాల ద్వారా ప్రజల ధనాన్ని దోచుకుంటున్నారని చెప్పారు. సైబర్ నేరాలపై శిక్షణ పొందిన విద్యార్థులు ఎవరూ కూడా సైబర్ నేరాల బారినపడి మోసపోకుండా తమ సహచర విద్యార్థులకు, తమ కాలనీవాసులు, ప్రాంత ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో ఏఎస్ఐ జనార్ధన్ తో పాటు కానిస్టేబుల్ భాస్కర్, లోకేష్, మహిళా కానిస్టేబుల్లు, యువకులు పాల్గొన్నారు.

## వైన్ షాపుల్లో గౌడలకు 25% కేటాయించాలి

**కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ బిజ్వార్ మహేష్ గౌడ్**

**నారాయణ పేట, సెప్టెంబరు 24 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా లో బుధవారం జరిగిన సమావేశంలో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ బిజ్వార్ మహేష్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో వైన్ షాపుల్లో గౌడలకు 25% కేటాయించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం గతంలో ఉన్న 15% కేటాయింపును 25% కు పెంచి షాపులను వ్యక్తులకాకుండా గౌడ గీత సొసైటీలకు కేటాయించాలని ఆయన కోరారు. అలాగే ప్రమాదవశాత్తు తాటి చెట్లపై నుంచి పడిపోయి మృతి చెందిన గాయపడిన 710 కుటుంబాలకు ప్రభుత్వం ఇప్పటికీ రూ. 12.8 కోట్ల ఎక్స్‌గ్రేషియా నిధులు విడుదల చేయలేదని విమర్శించారు. బాధిత కుటుంబాలు దుర్భర పరిస్థితిలో ఉన్నందున తక్షణమే నిధులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గౌడ సొసైటీలకు ఐదు ఎకరాల భూమి కేటాయించి నీరా–తాటి ఉత్పత్తుల పరిశ్రమలను ప్రతి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసి గీత కార్మికులకు స్థిరమైన ఉపాధి కల్పించాలని మహేష్ గౌడ్ అన్నారు. ఈ సమావేశంలో గౌడ సంఘం నాయకులు నారాయణగౌడ్, వెంకప్ప గౌడ్, రవిగౌడ్, నరసింహగౌడ్, సురేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపొర్లలో ఎద్దులపై కుక్కల దాడులు

**గామస్తుల్లో భయం, ఆందోళన**

**ఊట్కూర్, సెప్టెంబరు 24 ప్రభాతవార్త :** ఊట్కూర్ మండల పరిధిలోని పెద్దపొర్ల గ్రామంలో కుక్కల బెడద రోజురోజుకూ పెరిగిపోతూ గ్రామ ప్రజల్లో తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. గ్రామంలో కుక్కలకు వైరస్ సోకడంతో అవి మతిస్థిమితం కోల్పోయి గుంపులుగా తిరుగుతూ ఎద్దులు, పశువులపై దాడులు చేయడం, మనుషులపైకి కూడా దూకి కరవడం జరుగుతోంది. ఇప్పటికే గ్రామంలో రెండు జతల ఎద్దులను కుక్కలు కరవడంతో తీవ్ర గాయాలు అయ్యాయి. అంతేకాకుండా ఆరుగురికి పైగా గ్రామస్తులు కూడా కుక్కల దాడికి గురై చికిత్స పొందుతున్నారు. దీంతో ప్రజలు రాత్రివేళల బయటికి రావడానికి కూడా భయపడుతున్నారు. గ్రామ కమిటీ సభ్యులు మాట్లాడుతూ కుక్కల బెడద రోజు రోజుకి ఎక్కువ అవుతోంది. పశువులపై దాడులు జరుగుతుండటంతో రైతులు నష్టపోతున్నారు. మనుషులపై కూడా కరవడం వల్ల పిల్లలు, పెద్దలు భయాందోళనలకు గురవుతున్నారు. వెంటనే పంచాయతీ, వెటర్నరీ శాఖ అధికారులు స్పందించి కుక్కలపై నియంత్రణ చర్యలు చేపట్టాలి. టీకాలు వేయాలి, అవసరమైతే పట్టణాలకి తరలించాలి” అని కోరారు. ఈ మేరకు పెద్దపొర్ల గ్రామ కమిటీ తరపున పంచాయతీ సెక్రటరీకి ఫిర్యాదు అందజేశారు. సమస్యను అత్యవసరంగా పరిష్కరించి ప్రజలు, పశువులను రక్షి ంచాలంటూ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పి.వై.యల్ గ్రామ నాయకులు హన్మంతు, శివ, కోళ్ల రాకేష్, సురేష్, అమ్రేష్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్న దేవీ నవరాత్రి ఉత్సవాలు

**ఘనంగా అమ్మవారి శోభయాత్ర....**

**అమ్మ ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి**

**జిల్లా ప్రధాన కార్యదర్శి కిషన్ రావు**



ముస్తాబు అయిన దుర్గామాత మండపం



కుంకుమార్చన నిర్వహించిన మాజీ సర్పంచ్ స్వప్న కిషన్ రావు దంపతులు



దుర్గామాత అమ్మవారు



కంసానిపల్లిలో దుర్గామాత వద్ద ప్రత్యేక పూజలు



అల్లిపూర్ గ్రామంలో అన్నపూర్ణ మాతగా అమ్మవారు



అలంకారంలో శ్రీ అన్నపూర్ణ దేవి

**దేవరకద్ర, సెప్టెంబరు 24 ప్రభాతవార్త:** దసరా ఉత్సవాలు హిందువులు అంగరంగ వైభవంగా జరుపుకుంటారు. ఏడాది పొడవున ఎదురుచూసే పండుగ ఇది. ఈ సమయంలో ముఖ్యంగా కౌకుంట్ల మండల కేంద్రంలో ఎక్కడా చేయని విధంగా అంగరంగ వైభవంగా దుర్గామాతను కొలుస్తారని శరన్నవరాత్రి ఉత్సవ కమిటీ సభ్యులు అన్నారు. దేవీ నవరాత్రి ఉత్సవాలు కౌకుంట్ల మండల కేంద్రంలో భక్తిశ్రద్ధల మధ్య కొనసాగుతున్నాయి. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం బుధవారం అమ్మవారు బాలా త్రిపుర సుందరి దేవి, గాయత్రి దేవి, అన్నపూర్ణాదేవి, అవతారంలో దర్శనమిచ్చారు. కౌకుంట్ల శివాలయం ఆవరణలో ఉదయం నుంచి భక్తుల రద్దీ ఎక్కువగా కనిపించింది. ప్రతిరోజు మాదిరి గానే ఉదయం ఏకరుద్రాభిషేకం, అమ్మవారి సహస్రనామం, అర్చన మూలమంత్ర జపం, కుంకుమార్చన, తదితర పూజా కార్యక్రమాలు గోపన్ పల్లి సురేష్ స్వామి, చంద్రశేఖర్ స్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. దేవీ నవరాత్రి ఉత్సవాల కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపం వద్ద అమ్మవారిని దర్శించుకోవడం కోసం ఉదయం నుంచే భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. అమ్మ ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి. దుర్గమ్మ ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని జిల్లా ప్రధాన కార్యదర్శి కిషన్ రావు అన్నారు. దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని కౌకుంట్ల మండల కేంద్రంలోని శివాలయం ఆవరణలో కొన్ని సంవత్సరాల నుండి నెలకొల్పుతున్న దుర్గామాత సన్నిధిలో నిర్వహించిన పూజా కార్యక్రమంలో సతీ సమేతంగా పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కిషన్ రావు మాట్లాడుతూ శరన్నవరాత్రులను ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో జరుపుకోవడం సంతోషకరమన్నారు. లోక శాంతి కోసం దేవి శరన్నవరాత్రులలో తొమ్మిది రోజులు, తొమ్మిది రూపాలుగా అమ్మను పూజించి, ఆరాధిస్తారని తెలిపారు. అమ్మలగన్న యమ్మ దుర్గమ్మ ఆశీస్సులతో కౌకుంట్ల మండల ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో, పరిడవిల్లాలని ఆయన ఆకాంక్షించారు. ఘనంగా అమ్మవారి శోభయాత్ర. దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 11 రోజులపాటు పూజలు అందుకున్న దుర్గాదేవిని భక్తులు సాంప్రదాయకంగా గంగా వడికి సాగనంపుతారు. ఈ పూజా కార్యక్రమాలు గోపన్ పల్లి మఠం సురేష్ స్వామి, చంద్రశేఖర్ స్వామి, ఆధ్వర్యంలో నిర్వహిస్తారు. ఈ సందర్భంగా కౌకుంట్ల మండల కేంద్రంలో ప్రతి సంవత్సరం ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంటుందని కౌకుంట్ల మండల శరన్నవరాత్రి ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు.

**శ్రీ అన్న పూర్ణ దేవి రూపంలో అమ్మ వారు**

**ఉప్పునుంతల, సెప్టెంబరు 24 ప్రభాతవార్త :** దేవి శరన్న నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మూడో రోజైన బుధవారం దుర్గా మాత అన్న పూర్ణ దేవి రూపంలో దర్శనమిచ్చారు. ఆయా గ్రామాలలో దుర్గామాత ఉత్సావ కమిటీ లో ఆధ్వర్యంలో అమ్మవారిని గంధం, పసుపు, వస్త్రాలతో, పూలమాలలతో అలంకరించి అమ్మవారికి ఇష్టమైన నైవేద్యం సమర్పించారు. అమ్మవారికి మహా సంకల్పం, గణపతి పూజ, స్వస్తి పుణ్య వచనం, కుంకుమార్చన, హారతి, మంత్ర పుష్పం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మండలంలోని ఉప్పునుంతల, కంసానిపల్లి, బి.సి కాలనీ, లక్ష్మాపూర్, వెల్టూర్, పెనిమిళ్ళ, తాడురు, మామిళ్ళపల్లి, ఉప్పరపల్లి, మర్రిపల్లి గ్రామాల్లో వివిధ యువజన సంఘాల ఆధ్వర్యంలో దుర్గామాత వద్ద ప్రత్యేక పూజలు చేశారు. మండల కేంద్రమైన ఉప్పునుంతల కోట బురుజు వద్ద నవదుర్గా యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీ కేదారేశ్వర ఆలయం, మర్రిపల్లి మార్గం, బీసీ కాలనీలో దుర్గామాతకు ప్రత్యేక పూజలు చేశారు.

**శ్రీ అన్నపూర్ణ దేవి అలంకారంలో వాసవి మాత**

**మల్దకల్ సెప్టెంబర్ 24, ప్రభాతవార్త :** దసరా నవరాత్రి ఉత్సవాలు రెండవ రోజు వైభవంగా జరుగుతున్నాయి. మల్దకల్ మండల కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో బుధవారం అమ్మవారిని శ్రీ అన్నపూర్ణాదేవిగా అలంకరించి ఆలయ అర్చకులు రమేష్ ఆచారి రవి చైతన్య ప్రద్యుమ్నులు విశేష పూజలు హోమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి నివేదన చేశారు. బుధవారం పూజా దాతలు గుబ్బా వెంకటేష్ అండ్ సన్స్ నీలపల్లి శేషయ్య అండ్‌సన్స్ ఎలుకూరు కట్ట కృష్ణయ్య అండ్ సన్స్ బిజ్జారం గనకల్ నాగయ్య అండ్ సన్స్ దంపతులు పూజలు నిర్వహించారు. సాయంత్రం దేవాలయంలో కుంకుమార్చన భక్తిశ్రద్ధలతో మహిళలు పాల్గొని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మండల అధ్యక్షులు నాగరాజు పట్టణ అధ్యక్షులు బాదామి శ్రీనివాసులు వ్యవస్థాపకులు మనసాని నాగరాజు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**అన్నపూర్ణాదేవి అలంకరణలో అమ్మవారు**

**బిజినేపల్లి, సెప్టెంబరు 24 ప్రభాతవార్త:** దేవీ నవరాత్రులలో 3రోజు అమ్మవారు శ్రీఅన్నపూర్ణాదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. భిక్షాం దేహి కృపావలంబన కరీ, మాతాన్నపూర్ణేశ్వరీ అని ప్రార్థిస్తూ ఆదిపరాశక్తిని శ్రీ అన్నపూర్ణాదేవిగా అలంకరించి, ఆరాధించాలని అర్చకులు తెలిపారు. అన్నం పరబ్రహ్మ స్వరూపం, సాక్షాత్ అన్నపూర్ణాదేవికటాక్షం. ఆపరమాత్మే ఆది భిక్షువుగా బిక్షను స్వీకరించినట్లుగా మనకు అనేక పురాణ గాథల ద్వారా తెలుస్తుంది అన్నారు. ప్రత్యేక పూజలు ఆయా గ్రామాల భక్తులు పాల్గొన్నారు.

## గణప సముద్రం ముంపు రైతులకు ఎకరాకు 20 లక్షలు చెల్లించాలి




విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బి.ఆర్.ఎస్ నాయకులు

**ఖిల్లాగణపురం సెప్టెంబర్24, ప్రభాతవార్త:** ఘనప సముద్రం రిజర్వాయర్ ముంపు రైతులకు ఎకరాకు 25 లక్షలు చెల్లించాలని టిఆర్ఎస్ పార్టీ నాయకులు రాళ్ల కృష్ణయ్య, పురేందర్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో పత్రిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ శాసనసభ ఎన్నికలలో స్థానిక ఎమ్మెల్యే మేఘారెడ్డి ఎన్నికల హామీలో ఇచ్చిన మేరకు ఎకరాకు 20 నుంచి 25 లక్షల రూపాయలు చెల్లిస్తామని ఆనాడు హామీ ఇచ్చారని ఆ హామీ మేరకు ఎకరాకు 20 లక్షలు చెల్లించాలని టిఆర్ఎస్ నాయకులు అన్నారు. ఘనప సముద్రంలో గత 35 సంవత్సరాలుగా ఎలాంటి నీటి వసతులు లేక నెర్రెలు బారిన చెరువును 2017 లో ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులుగా ఉన్న సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆనాటి చెరువుకు నీటి వసతులు గాని ఎలాంటి కేటాయింపులు లేకపోవడంతో చొరవ తీసుకొని అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ తో మాట్లాడి కెఎల్ఐ నుంచి నీటిని మళ్లించి ఘనప సముద్రం చెరువును నింపారని, దీంతో చెరువు కింద ఉన్న పొలాలన్నింటికీ సాగునీటిని మళ్ళించి పంటలు పండించారని తెలిపారు. గనప సముద్రం ముంపుకు గురవడంతో చెరువులో ఉన్న రైతులు తమకు నష్టపరిహారం చెల్లించాలని మమ్మల్ని ఆదుకోవాలని నిరంజన్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. రైతుల పరిస్థితిని గమనించిన నిరంజన్ రెడ్డి అప్పుడు ఎకరాకు నష్టపరిహారం ఆరు లక్షలు గా ఉన్నదని దానిని 2023లో కొత్త జీవో ప్రకారం ఎకరాకు 12 లక్షలకు పైగా నష్టపరిహారం చెల్లించే విధంగా ఆనాడు జీవో తెచ్చారని అది గమనించిన కాంగ్రెస్ నాయకులు అప్పటి శాసనసభ ఎన్నికల్లో భాగంగా మోసపూరిత హామీలతో ఎకరాకు 20 నుండి 25 లక్షలు ఇస్తామని ఎమ్మెల్యే అభ్యర్థిగా ఉన్న తూడి మేఘారెడ్డి రైతులకు హామీ ఇవ్వడం జరిగిందని ఎన్నికల్లో గెలిచిన తర్వాత ఇచ్చిన హామీలను మర్చిపోయి ముంపు రైతులకు గత బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్ణయించిన 12 లక్షల 60 వేలకు రైతులను మోసపూరిత మాటలతో సంతకాల సేకరణ చేయించుకోవడం జరిగిందన్నారు. ప్రస్తుతం పాలమూరు జిల్లాలోని కొడంగల్ నారాయణపేట వైపు ఎకరాకు 20 లక్షలకు పైగా చెల్లిస్తున్నారని ఈనాటి మంత్రి వాకిటి శ్రీహరి హామీ ఇవ్వడం జరిగిందని ఉమ్మడి జిల్లాలో భాగమైన మరి మనకెందుకు ఇలా జరుగుతోందని వారికి ఒక న్యాయం మనకు ఒక న్యాయమా అని టిఆర్ఎస్ నాయకులు విమర్శించారు. గణపసముద్రంలో ముంపుకు గురవుతున్న రైతులకు ఎకరాకు 20 లక్షలు కచ్చితంగా ఇవ్వాల్సిందేనని వారి తరఫున టిఆర్ఎస్ పార్టీ పోరాడుతుందని రైతులందరి సహకారంతో పోరాటం చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో పురేందర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, బదుగని చెన్నయ్య, గోనెల రామచంద్రయ్య, తిరుమలేష్, పోలిశెట్టి ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## మక్తల్ అభివృద్ధిపై ముఖ్యమంత్రిని కలిసిన ఆత్మకూర్ నేతలు



రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన ఆత్మకూరు నేతలు

**ఆత్మకూర్ సెప్టెంబర్ 24, ప్రభాతవార్త:** నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా అమరచింత నియోజకవర్గంలోని ఆత్మకూర్ అమరచింత పట్టణాలతో పాటుగా నియోజకవర్గ పూర్తిగా వెనుకబడిన నేపథ్యంలో ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మక్తల్ నియోజకవర్గం పై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని మక్తల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తులసిరాజు యాదవ్ ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్లగొండ శ్రీనివాసులు తదితరులు హైదరాబాదులోని ముఖ్యమంత్రి నివాసంలో రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కలిసినట్లుగా వారు విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆత్మకూర్ పట్టణం పూర్వ వైభవం కోల్పోయిన నేపథ్యంలో కృష్ణ నదిపై ఆత్మకూర్ మరియు గద్వాల పట్టణాలను కలుపుతూ మండలంలోని జూరాల గ్రామం వద్ద నూతనంగా నిర్మించబోయే బ్రిడ్జి నిర్మాణానికి త్వరలోనే ముఖ్యమంత్రి శంకుస్థాపన చేసేందుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసినట్లుగా వారు తెలిపారు. అంతేకాకుండా గత పది సంవత్సరాలుగా ఉమ్మడి ఆత్మకూరు మండలం అభివృద్ధికి నోచుకోక పలు సమస్యలు అలాగే కొనసాగుతున్నాయని గత శాసనసభ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ఆత్మకు రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ఏర్పాటు చేయడంతో పాటుగా పట్టణానికి మినీ బస్ డిపో ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర మంత్రి చొరవతో ముఖ్యమంత్రి తక్షణమే అభివృద్ధి కోసం నిధులు కేటాయించాలని కోరినట్లుగా వారు తెలిపారు. అంతేకాకుండా గ్రామీణ స్థాయిలో క్రీడలను పెంపొందించేందుకు రాష్ట్ర మంత్రి చేస్తున్న ప్రయత్నాలకు ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవ చూపి గ్రామస్థాయి క్రీడాకారులను తీర్చిదిద్దేందుకు ప్రత్యేక నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేసినట్లుగా వారు తెలిపారు.

## చేతకాని హామీలు ఇచ్చి చేతులెత్తేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

**మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి**



ధర్నాలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే

**కృష్ణ, సెప్టెంబరు 24 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లా, మక్తల్ నియోజకవర్గం, కృష్ణ మండలం గుడేబల్లూరులోని టై రోడ్ కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ మక్తల్ మాజీ ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ రైతు వ్యతిరేక ధోరణికి నిరసనగా ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధు, రైతు భీమా, రైతులకు యూరియా అందించడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపణలు చేశారు. ఖరీఫ్ పంట వరి రైతులకు బోనస్ వేస్తామని చెప్పి వేయకుండా కాంగ్రెస్ మోసం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులకు వ్యతిరేకంగా నడిచిన ప్రభుత్వాలు మనవడ లేకుండా పోయాయన్నారు. బీఆర్ఎస్ హయాంలోనే కెసిఆర్ రైతులకు సకాలంలో యూరియా సమృద్ధిగా అందించగలిగాడన్నారు. ఈ అమాయక రైతులను అన్యాయం చేస్తున్న రైతు వ్యతిరేక కాంగ్రెస్ ప్రభుత్వం కూడా త్వరలోనే కూలిపోనుంది” అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే ఎస్. రాజేందర్ రెడ్డి, ముఖ్య నాయకులు మోసపోయిన రైతులకు సంఘీభావం ప్రకటించారు. ఈ ధర్నాలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రాజుల ఆశిరెడ్డి, సింగిల్ విండో ఛైర్మన్ వెంకట్ రెడ్డి, మగానూర్ మండల అధ్యక్షులు ఎల్లారెడ్డి, కృష్ణ మండలం నాయకులు శివరాజ్ పాటిల్, పెద్ద అశోక్ గౌడ్, మాజీ సర్పంచ్ శివప్ప, మాజీ సర్పంచ్ రామకృష్ణ, మాజీ సర్పంచ్ అమ్రేష్, శంకరప్ప, సురేష్ తదితర నాయకులు, కార్యకర్తలు, వివిధ గ్రామాల నుండి పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో

# డెంటల్ మెడికల్ క్యాంపు



పేషెంట్లను పరిశీలిస్తున్న డాక్టర్లు

**వీపనగండ్లసెప్టెంబర్24, ప్రభాతవార్త:** మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం నాడు డెంటల్ మెడికల్ క్యాంపు నిర్వహించినట్లు డాక్టరు వంశీకృష్ణ డిడిఓమరియుడాక్టర్ రాజశేఖర్ తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో అనేకమంది పంటి సమస్యలపై బాధపడుతూ ఉంటారని తెలిపారు. వారికి అనుగుణంగానే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డెంటల్ మెడికల్‌క్యాంపులో నిర్వహించడం జరిగిందని ఈ క్యాంపుకు 71 మంది పేషెంట్స్‌ను పరీక్ష చేసినట్లు వారు తెలిపారు. వారికి అవసరమైన మందుల పంపిణీ చేస్తూ పంటి విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని వారికి వివరించినట్లు వారు తెలిపారు. ఈకార్యక్రమంలో సూపర్వైజర్ విజయ కుమారి ఏఎన్ఎం భారతి ఆరోగ్యసిబ్బంది ఆశాకార్యకర్తలు పాల్గొన్నట్లు తెలిపారు.

## స్వస్తు నారి స్వశక్తి పరివార్ అభియాన్

**శ్రీరంగాపూర్, సెప్టెంబరు 24 ప్రభాతవార్త:** శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని ఆరోగ్యకరమైన మహిళ శక్తివంతమైన కుటుంబం కార్యక్రమం సందర్భంగా శ్రీరంగాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం జిల్లా చర్మం వైద్య నిపుణులు డా. దీప్తి మండలంలో చర్మ సమస్యతో బాధపడుతున్న 28 మందిని పరీక్షించి తగిన మందులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిహెసి డా. రాముడు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. మళ్లీ 26.09.2025 మానసిక వైద్య నిపుణుల క్యాంపు నిర్వహించబడుతుందని, మండలంలోని మానసిక సమస్యతో బాధపడుతున్నటువంటి ప్రజలు క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని డా. రాములు తెలియజేయడం జరిగింది.

## 26న ఆత్మీయ సమ్మేళనం

**ఆత్మకూర్ సెప్టెంబర్ 24, ప్రభాతవార్త:** ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఈనెల 26వ తేదీ శుక్రవారం రోజు విద్యార్థులు మరియు తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళ నిర్వహించనున్నట్లుగా కళాశాల ప్రిన్సిపాల్ సైదులు విలేకరులకు తెలిపారు. కళాశాలలో విద్యార్థుల తీరుతెన్నులు మరియు నడవడిక గురించి తల్లిదండ్రులతో ప్రత్యేకంగా చర్చించి భవిష్యత్తు తరాలను తీర్చిదిద్దేందుకు వీలుగా అవకాశం ఉంటున్న నేపథ్యాన్ని పురస్కరించుకొని ఆత్మీయ సమ్మేళనాన్ని కొనసాగించనున్నట్లుగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి కళాశాలలోని విద్యార్థుల తల్లిదండ్రులు విధిగా హాజరై తగు సూచనలు సలహాలు ఇచ్చి విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేసేందుకు సహకార అందించాల్సిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

## పద్యాల పోటీలో ప్రతిభ

## కనపరిచిన విద్యార్థిని విజయ రాణి



**వడ్డేపల్లి, సెప్టెంబరు 24 ప్రభాతవార్త :** శాంతినగర్‌లోని వాణి విద్యా మందిర్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విజయ రాణి వేమన పద్యాల పోటీల్లో ప్రతిభ కనబరిచింది. లవ్ పీపుల్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో జాతీయస్థాయిలో వేమన పద్యాల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో పాల్గొన్న అభ్యర్థులు 864 మంది, 864 మందిలో టాప్ 20 లో వాణి విద్యా మందిర్ పాఠశాల విద్యార్థిని విజయ రాణి నిలవడం జరిగింది. ఆ విద్యార్థినిని వాణి విద్యా మందిర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపాల్, శోభితలు విద్యార్థినిని అభినందించారు. అలాగే ఉపాధ్యాయ బృందం కూడా సంతోషం వ్యక్తం చేసి అభినందించారు.


చిన్నారులను సన్మానిస్తున్న దృశ్యం

## వైభవోపేతంగా శరన్నవరాత్రి ఉత్సవాలు

### అన్నపూర్ణదేవి అలంకరణలో వాసవీమాత



**కల్వకుర్తి, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలోని శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో బుధవారం 3వ రోజు దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు అన్నపూర్ణదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం 5 గంటల నుంచి సుప్రభాతం, అభిషేకాలు, వేద పారాయణం, భగవద్గీత, విష్ణు సహస్రనామ పారాయణం, దంపతలచే సామూహిక కుంకుమార్చన, దేవతలకు నైవేద్యం సమర్పించారు. అనంతరం పెద్ద మంగళహారతి, భక్తులకు అన్న ప్రసాదం వితరణ కార్యక్రమాలు నిర్వహించినట్లు దేవాలయం చైర్మన్ ఫౌండర్ ట్రస్టీ జూలూరి రమేష్ బాబు, ఉత్సవ కమిటీ అధ్యక్షులు గందెరవి తెలిపారు. ఈ సందర్భంగా దేవాలయం చైర్మన్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగానే ఈ సారి దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో ఉత్సవ కమిటీ, ఆర్యవైశ్య అనుబంధ సంఘాల దాతల సహకారంతో ఘనంగా ప్రతి రోజూ ప్రత్యేక పూజలు, సాంస్కృతిక కార్యక్రమలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చేయూత ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడంతో శిబిరంలో 50 మంది యువకులు రక్త దానం చేశారు. అదే విధంగా జేఎస్ డాన్స్ అకాడమీ చిన్నారులు చేసిననృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. యువకులకు అమ్మవారి మెమోంటోలు బహుకరించి శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శులు గుండల రేవంత్, డి.నితిన్, కోశాధికారిలు సంబు తరుణ్,పోల గిరిబాబు, ఆర్యవైశ్య మహాసభ సంఘం మండల అధ్యక్షుడు గంధం కిరణ్ ప్రసాద్, పట్టణఅధ్యక్షుడు వాస శేఖర్, ఆర్యవైశ్య మహాసభ సంఘం సభ్యులు, అనుబంధ సంఘాల సభ్యులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు అయ్యారు. సాయంత్రం నాదస్వర విన్యాసం, కోలాటాలు, దాండియా తోపాటు మంత్ర పుష్పం,తీర్థ ప్రసాదాలు వితరణ కార్యక్రమాలు ఉంటాయి అని దేవాలయం చైర్మన్ రమేష్ బాబు, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గందె రవి కమిటీ సభ్యులు తెలిపారు.

**చిన్న చింతకుంట, సెప్టెంబరు 24 ప్రభాతవార్త:** దేవీ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అమ్మవారు అన్నపూర్ణాదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలో శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగాభక్తిశ్రద్ధలతో జరుగుతున్నాయి. దుర్గ మాత మండపాల వద్ద నిర్వాహకులు పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. దానిలో భాగంగా స్థానిక శివాలయంలో సామూహిక కుంకుమార్చన పూజా కార్యక్రమంలో దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయా మండపాల వద్ద యజ్ఞ యాగాలు నిర్వహించారు. రాత్రి వేళల్లో మహిళలు బతుకమ్మలను తయారుచేసి బొడ్డెమ్మలు వేస్తూ సందడి చేశారు. మండల కేంద్రంలోని గంగా భవాని ఆలయంలో, లాల్ కోటలో భక్తులకు ఉచిత అన్నదానాన్ని ఏర్పాటు చేశారు. దేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గ్రామాలలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది.


అన్నపూర్ణాదేవి అవతారంలో అమ్మవారు

**పెబ్బేరు, సెప్టెంబరు 24 ప్రభాతవార్త:** పెబ్బేరు పట్టణంలోని శ్రీశ్రీశ్రీ చౌడేశ్వరి దేవి ఆలయంలో తొగుట వీర క్షత్రియ సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దసరా దేవి నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా మూడవరోజు అన్నపూర్ణ దేవిగా అమ్మవారు దర్శనం ఇచ్చారు. అనంతరం కుంకుమార్చన హోమం,పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ పాన్యం వెంకటేష్ దంపతులు నిర్వహించారు. సహకరించిన దాతలను శ్రీ శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయ కమిటీ శాలువాతో ఘనంగా సన్మానించారు. అల్పాహార దాతలు సంగు ప్రసాద్ దంపతులు, పెద్దికోట్ల మల్లికార్జున్‌దంపతులు అల్పాహార దాతగా వారి కుటుంబ సభ్యులకు అన్నపూర్ణా దేవి చౌడేశ్వరి దేవి అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని మనస్ఫూర్తిగా కమిటీ తరఫున కోరుకుంటున్నాము.

## అంబాత్రయ క్షేత్రంలో 108 హారతుల దివ్యోత్సవం

**ఊట్కూర్, సెప్టెంబరు 24 ప్రభాతవార్త:** ఊట్కూర్ మండల పరిధిలోని బిజ్వార్ గ్రామంలో వెలసిన అంబాత్రయ క్షేత్రంలో 108 రకాల దివ్యహారతులు దర్శించడం వల్ల మానవజన్మ ముక్తి కలుగుతుందని క్షేత్రం వ్యవస్థాపకులు శ్రీ ఆదిత్య పరాశ్రీ స్వామి పేర్కొన్నారు. దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మూడవ రోజు చంద్రఘంటా దేవి రూపంలో అమ్మవారు భక్తులకు దివ్యదర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా శతచండీ హోమం, లక్ష తులసి దళార్చన, 108 దేవి అష్టోత్తర శతనామ మంత్ర కళాశాలలతో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అనంతరం చంద్రఘంటా అమ్మవారిని గ్రామంలోని ప్రధాన వీధుల గుండా భక్తి ఘనతల మధ్య ఊరేగించారు. తెలంగాణకు తోడు ఆంధ్ర, కర్ణాటక, మహారాష్ట్ర రాష్ట్రాల నుండి వేలాదిమంది భక్తులు తరలివచ్చి అమ్మవారి దర్శనంతో ఆనంద భరితులయ్యారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు క్షేత్రం కమిటీ ద్వారా సమకూర్చినట్లు నిర్వాహకులు తెలిపారు.


అంబాత్రయ క్షేత్రంలో సాంస్కృతిక కార్యక్రమాలు

### లలితాదేవి అవతారంలో అమ్మవారు

**మక్తల్ టౌన్, సెప్టెంబరు 24 ప్రభాతవార్త:** మక్తల్ పట్టణంలో వెలిసిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో 20వ దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో 3వ రోజు అమ్మవారు శ్రీలలితదేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఉదయం గణపతి పూజ, పుణ్యవచనం,కళశ పూజ, అభిషేకం, అర్చన, సాయంత్రం బతుకమ్మ, సామూహికకుంకుమార్చన, అనంతరం శేషవాహనంలో అమ్మవారిని ఆలయం చుట్టూ ఊరేగించారు. తరువాత పల్లకి సేవ రథోత్సవం నిర్వహించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా వాసవి మాత జీవితచరిత్ర, మహిళలు అష్టలక్ష్మి నృత్య ప్రదర్శన, చిన్నారులు వెంకటరమణ వేషధారణలో నృత్యం, అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొత్త శ్రీనివాస్ గుప్తా,అధ్యక్షులు కట్టాసురేష్, మహిళా సంఘం గౌరవ అధ్యక్షురాలు కొత్త మీరాబాయి,మహిళా సంఘం అధ్యక్షులు మనసాని సరళ, మహిళలు, పురుషులు, యువకులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.


వెంకటరమణ వేషధారణలో చిన్నారులు

## గాయత్రీ దేవిగా వాసవి మాత దర్శనం

◆ కరుణాకటాక్షాలతో సుభిక్షంగా జీవించాలి : నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో సాయి బాలాజీ సిండికేట్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగాబుధవారం వాసవికన్యకా పరమేశ్వరి మాతను గాయత్రీ దేవిగా అలంకరించారు. ఆలయ అర్చకులు జోషి పాండురంగ శర్మ ఆధ్వర్యంలో ఉత్సవ విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమంలో అనేకమంది దంపతులు పాల్గొన్నారు. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి ఆలయానికి చేరుకోవడంతో ఉత్సవ కమిటీ అధ్యక్షులు శివ కుమార్,ఆలయ అధ్యక్షులు వాసా ఈశ్వరయ్యతో పాటు కమిటీ సభ్యులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడుతూ వాసవి మాత కరుణాకటాక్షాలతో ప్రజలంతా సుభిక్షంగా జీవించాలని ఆకాంక్షించారు. మహా నీరాజనం అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.


ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

## యూరియా కోసం క్యూ కట్టిన రైతులు

**ఊట్కూర్, సెప్టెంబరు24 ప్రభాతవార్త:** ఊట్కూర్ మండల కేంద్రంలో యూరియా ఎరువుల కొరత తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. పంటల పెరుగుదల కోసం అత్యవసరంగా అవసరమైన యూరియా కోసంరైతులు రాత్రి పొలాల్లో పహారా వదిలేసి తెల్లవారుజాము 2 గంటల నుంచే పాసు పుస్తకాలను క్యూలలో ఉంచి టోకెన్ల కోసం పడిగాపులు కాస్తున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు అక్కడే వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. రైతులు ఆవేదన వ్యక్తం చేస్తూ ఒకవైపు పంటలకు నీరు పట్టాలి, మరోవైపు ఎరువుల కోసం క్యూలలో నిలబడాలి. టోకెన్ దొరకడం కష్టమవుతోంది, దొరికినా యూరియా ఎరువు అందడం లేదు. ఇలా కొనసాగితే పంటలు ఎండిపోవడం ఖాయం" అని చెబుతున్నారు. కోరం శివరాజ్, బడ్కల్ అశోక్, మోట్కూర్ వెంకట్ రెడ్డి, కుర్వ సిద్ధాప్ప,కుర్వ అశోక్, మోట్కూర్ సంతోష్ రెడ్డి, వీరేష్ గౌడ్ తదితరులు మాట్లాడుతూ, రైతుల సమస్యలను ప్రభుత్వం సీరియస్‌గా పరిగణించి యూరియా సరఫరాను సక్రమంగా నిర్వహించాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల రైతులు రోజువారీ కూలీలు పెట్టుకుని సాగు కొనసాగిస్తున్నారు. అయితే యూరియా అందకపోవడం వల్ల విత్తనాలు వేసినా మొలకలు బలహీనంగా పెరుగుతున్నాయి. పంటలు కాపాడుకునేందుకు రైతులు అప్పులు తెచ్చుకుని డీజిల్,ఎరువులు కొనాల్సి వస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వనిర్లక్ష్యం రైతుల ఆర్థిక భారాన్ని మరింత పెంచు తోందని వారు ఆరోపిస్తున్నారు. తక్షణమే చర్యలు తీసుకోకపోతే పంటలపై తీవ్రప్రభావం చూపే ప్రమాదం ఉందని రైతులు హెచ్చరిస్తూ, సరఫరాసక్రమంగా చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.


యూరియా కోసం వేచి ఉన్న రైతులు

## వృద్ధుల సంక్షేమానికి అవసరమైన చర్యలు తీసుకోవాలి

### సీనియర్ సివిల్ జడ్జి వింధ్యా నాయక్

**నారాయణపేట, సెప్టెంబరు24 ప్రభాతవార్త:** నారాయణపేట పట్టణంలోని బారం బావి సమీపంలో ఉన్న వృద్ధాశ్రమం, బాలసదనాన్ని సీనియర్ సివిల్ జడ్జి వింధ్యా నాయక్ బుధవారం అకస్మాత్తుగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హోమ్‌లోని హాజరు పట్టికను పరిశీలించి, వృద్ధుల సంక్షేమానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వృద్ధుల ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకొని, సిబ్బందికి ఎలాంటి సమస్యలు ఉన్నా సంబంధిత అధికారులకు వెంటనే తెలియజేయాలని సూచించారు. ఆహార మెనూ వసతులు త్రాగునీరు, పరిశుభ్రత, రిజిస్టర్లు, సీసీటీవీ ఫుటేజీలు అడ్మిషన్ ప్రక్రియలను పరిశీలించారు. ప్రతిరోజూ తాజా కూరగాయలు కొనుగోలు చేసి,నాణ్యమైన ఆహారం అందించాలని ఆదేశించారు. అలాగే మందుల ఎక్స్‌పైరీ డేట్లు, బెడ్‌షీట్లు, గదులు, బాత్రూములు శుభ్రతను కూడా పరిశీలించారు. లైట్స్, ఫ్యాన్లు సక్రమంగా పనిచేస్తు న్నాయా అని చూసి, ప్రతి వస్తువు కొనుగోలుకుతగిన బిల్లులు రిజిస్టర్ లో నమోదు చేయాలని సూచిం చారు. పిల్లలకు అరటిపండు, జామ, ఆపిల్, సపోటా పండ్లు అందజేశారు. వర్షాకాలం నేపథ్యంలో 24 గంటలు అందుబాటులో ఉండి వృద్ధులు, పిల్లలను సొంతింటి వారిలా చూసుకోవాలని సిబ్బందిని జడ్జి ఆదేశించారు.


రికార్డులను పరిశీలిస్తున్న సీనియర్ సివిల్ జడ్జి వింధ్యా నాయక్

## రక్తదానం చేసి ప్రాణదాతలు కండి

**తెలకపల్లి, సెప్టెంబరు24 ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ప్రాణదాతలుగా మారాలని సిఎల్‌ఆర్ విద్యా సంస్థ కరస్పాండెంట్ ఉంద్యాల రాజ మహేందర్‌రెడ్డి అన్నారు. స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ, రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని సిఎల్‌ఆర్ కళాశాలల యాజమాన్యం సహకారంతో సిఎల్‌ఆర్ కళాశాల ప్రాంగణంలో స్వచ్ఛంద రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా.రవి కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ "రక్తదానం అత్యంత పావనమైన మానవ సేవ అని మనం ఇచ్చే ఒక యూనిట్ రక్తం మరొకరి ప్రాణాన్ని కాపాడగలదని సమాజంలో ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండేందుకు రక్తదానం ఒక అతి ముఖ్యమైన భాగం.మీరు చదువుతో పాటు సామాజిక సేవా భావన కలిగి ముందుకు రావడం ప్రశంసనీయమైన విషయం అని అన్నారు. ఈ రోజు మీరు చేసిన రక్తదానం మీ జీవితంలో మంచి జ్ఞాపకంగా నిలిచిపోతుందని విద్యార్థులు ఇలా సమాజం కోసం ముందుకు వస్తే,రాబోయే కాలంలో మరింత ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించగలము."అలాగే, యువత సమాజానికి ఆదర్శంగా నిలిచి, నిరంతరం రక్తదానం చేస్తూ మానవత్వానికి తోడ్పడాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ రాజ మహేంద్ర రెడ్డితోపాటు రెడ్ క్రాస్ సొసైటి సెక్రటరీ రమేష్ రెడ్డి, యూత్ రెడ్ క్రాస్ జిల్లా కన్వీనర్ కుమార్, కలశాల యాజమాన్యం, విద్యార్థులు యువకులు పాల్గొన్నారు.


రక్తదానం చేస్తున్న యువకులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న దృశ్యం

## టిఎస్‌పిఎస్‌సి సభ్యుడు లక్ష్మీకాంత్ రాథోడ్‌కు సన్మానం

**నారాయణపేట టౌన్, సెప్టెంబరు 24 ప్రభాతవార్త:** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నూతన సభ్యుడుగా ఎంపికైన ప్రొ॥ ఎల్‌బి లక్ష్మీకాంత్ రాథోడ్ ను బుధవారం నారాయణపేట జిల్లా వాసులు కలుసుకుని శుభాకాంక్షలు తెలిపారు. మండలంలోని అప్పక్ పల్లికి చెందిన తెలంగాణ కమర్షియల్ ట్యాక్సెస్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు బంగాలి వెంకటయ్య నేతృత్వంలో తపస్ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు షేర్ కృష్ణారెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయ సంఘం (పిఈటిఏ టిఎస్)మాజీ జిల్లా అధ్యక్షుడు కథలప్ప, టియుడబ్ల్యూజే ఐజేయు జిల్లా అధ్యక్షులు కే.నారాయణరెడ్డి, జిల్లా ఎడ్యుకేషన్ కన్వీనర్ రాజేష్ కుమార్, పిఈటి పారిజాతలు హైదరాబాద్ నగరంలోని డాక్టర్ అంబేద్కర్ సచివాలయ ప్రాంగణంలో ఆయనను మర్యాద పూర్వకంగా కలుసుకుని శాలువాతో సన్మానించి, బొకే అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వాణిజ్య పన్నుల శాఖ అసిస్టెంట్ కమిషనర్‌బంగాలి వెంకటయ్య మాట్లాడుతూ పరిశోధన, అకాడమిక రంగంలో విశేష ప్రతిభ కనబరచి 21 పీహెచ్‌డీలు, 8ఎంఫిల్‌లు పూర్తి చేయడం అభినందనీయమన్నారు. జాతీయ, అంతర్జాతీయ జర్నల్స్‌లో వందకు పైగా పరిశోధన వ్యాసాలు, 9 పుస్తకాలు ప్రచురించడమే కాకుండా, అకాడమిక్, పరిశోధనా రంగాలలో 24 దేశాలను సందర్శించి, హాకీ లెజెండరీ మేజర్ ధ్యాన్ చంద్ మెమోరియల్ అవార్డును అందుకోవడం దేశానికి గర్వకారణమన్నారు. నారాయణపేట జిల్లా వాసిగా పుట్టి పాలమూరు విశ్వవిద్యాలయం మాజీ ఉపకులపతిగా, ఉస్మానియా, శాతవాహన విశ్వవిద్యాల యాలలో విద్యా ఫ్యాకల్టీ డీన్, నిజాం కాలేజ్ ప్రిన్సిపాల్, ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగాధిపతిగా, విశ్వవిద్యాలయాల క్రీడల కార్యదర్శిగా ఎన్నో విశిష్టమైన సేవలందించారాని ఆయన సేవలను కొనియాడారు. తాజాగా ప్రకటించిన తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యునిగా నియమితులు కావడం జిల్లా వాసులుగా ఎంతో గర్వపడుతున్నామని అన్నారు. భవిష్యత్‌లో మరిన్ని పదవులు పొంది రాష్ట్రానికి ఎంతో సేవ చేయాలని ఆకాంక్షించారు.


లక్ష్మీకాంత్ రాథోడ్‌ను సన్మానిస్తున్న దృశ్యం

## ఎన్ఎస్ఎస్ ద్వారానే దేశభక్తి నాయకత్వ లక్షణాలు వస్తాయి

**నారాయణపేట, సెప్టెంబరు24 ప్రభాతవార్త:** నారాయణపేటలోని చిట్టెం నర్సిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం జాతీయ సేవా పథకం ఎన్ఎస్ఎస్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు జి.శ్రీనివాస్ నిర్మల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.మెర్సీ వసంత మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలలో కూడా చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఆమె మాట్లాడుతూ గాంధీజీ శతజయంతి ఉత్సవాల సందర్భంగా 1969 సెప్టెంబర్ 24న ఎన్ఎస్ఎస్ ప్రారంభమైందని ప్రస్తుతం దేశవ్యాప్తంగా 456 యూనివర్సిటీలలో 7.5 కోట్ల మంది విద్యార్థులతో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నదని వివరించారు. విద్యార్థులు ఎన్ఎస్ఎస్‌లో చేరి సేవా దృక్పథం క్రమశిక్షణ విలువలు దేశభక్తినాయకత్వ లక్షణాలు విలువలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలోఅధ్యాపకులు విశ్వనాథ్, మాండ్రీ, గోపాలకృష్ణ, కిషోర్, సురేఖతో పాటు అనేక మంది విద్యార్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కళాశాల ప్రిన్సిపాల్ డా.మెర్సీ వసంత

## ఫింగర్ ప్రింట్స్ డివైస్‌తో తనిఖీలు


తనిఖీలు చేస్తున్న పోలీసులు

**మక్తల్ టౌన్, సెప్టెంబరు 24 ప్రభాతవార్త:** ముందస్తు నేరాల నియంత్రణలో భాగంగా మక్తల్ టౌన్, బస్టాండ్ లో దసరా పండుగ రద్దీని దృష్టిలో ఉంచుకుని ప్రజల ఆస్తిరక్షణ దొంగతనాల నివారణ లక్ష్యంగా పోలీసులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించడం జరిగిందని ఎస్ఐ భాగ్యలక్ష్మి రెడ్డి తెలిపారు. ఈరోజు మక్తల్ బస్టాండు ప్రధాన చౌరస్తాలలో మక్తల్ పోలీసులు ఆనంద్, శ్రీహరిలు అకస్మికంగా ఫింగర్ ప్రింట్స్‌డివైస్‌తో తనిఖీలు నిర్వహించడం జరిగింది. అను మానాస్పదంగా సంచరిస్తున్న వ్యక్తులను తగిన రీతిలో పరిశీలించి, ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ ఫింగర్ ప్రింట్ డివైస్‌తో వ్యక్తుల వేలిముద్రలు సేకరించి క్రిమినల్ రికార్డులతో సరి పోల్చారు. పౌరులు ఎటువంటిఅనుమానాస్పద వ్యక్తులను గమనించిన వెంటనే లోకల్ పోలీసులకు లేదా డయల్ 100కి సమాచారం ఇవ్వాలని పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## దసరా సెలవుల్లో మీ పిల్లలతో మంచి సమయాన్ని గడపండి

**దేవరకద్ర, సెప్టెంబరు 24 ప్రభాతవార్త:** దసరా సెలవులో మీ పిల్లలతో మంచి సమయాన్ని గడపడానికి కొన్ని సూచనలు, సలహాలు తపోవన్ పాఠశాల ప్రిన్సిపల్ వర్కుట్టి నిరంజన్ రెడ్డి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీ బాల్యంలో దసరా ఎలా జరుపుకున్నారో పిల్లలతో పంచుకోండి. ఆ రోజుల్లో మీ కథలు, మీరు చేసిన సాహసాలను పిల్లలతో పంచుకోండి అన్నారు. పండగ సమయంలో కుంటలు, బావులు, చెరువుల దగ్గరికి పిల్లలు వెళ్లాలంటే పెద్దల పర్యవేక్షణ లేకుండా పంపకండి అన్నారు. ప్రతిరోజు కనీసం ఒక గంట పాటు చదువుకునేలా వారిని ప్రోత్సహించండి. టైం టేబుల్‌ను అనుసరించడం వల్ల ప్రభావవంతంగా చదువుకోవచ్చు అన్నారు. మీరు ప్రశ్నలు అడగడం ద్వారా నేర్చుకోవడానికి వారికి సులభతరం అవుతుందన్నారు. పర్యావరణ రహితంగా దసరా పండుగను జరుపుకుందామని సూచించండి. ప్లాస్టిక్ వినియోగాన్ని ఎక్కడ వీలైతే అక్కడ తగ్గించడానికి ప్రయత్నించండి అని పాఠశాల ప్రిన్సిపల్ వర్కుట్టి నిరంజన్ రెడ్డి అన్నారు.

## ప్రతి క్షయ రోగి సంపూర్ణ చికిత్స తీసుకోవాలి

### జిల్లా వైద్య అధికారి డాక్టర్ కె.రవికుమార్

**బిజినేపల్లి, సెప్టెంబరు24 ప్రభాతవార్త:** క్షయ చికిత్సలో మందులతో పాటు మంచి బలవర్ధకమైన పౌష్టికాహారం తీసుకుంటేనే వ్యాధి నుంచి తొందరగా కోలుకుంటారని జిల్లా వైద్య , ఆరోగ్య శాఖ అధికారి డా. కె. రవికుమార్ తెలిపారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం డిఎంహెచ్ఓ క్షయ రోగులకు పోషకాహార కిట్లను అందించారు. ఈ పోషకాహార కిట్లు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆర్థిక సహకారంతో, భవిష్య భారత్ ట్రస్ట్, వైద్య ఆరోగ్యశాఖ సంయుక్తంగా ఈ పోషకాహార కిట్లను అందిస్తున్నామని తెలియజేశారు. క్షయ రోగులకు వ్యాధినిరోధక శక్తి చాలా తక్కువగా ఉంటుంది. కావున మందులతో పాటు, మాంసకృత్తులు కలిగిన బలవర్ధకమైన పౌష్టికాహారం తీసుకోవడం వలన క్షయవ్యాధి నుంచి తొందరగా కోలుకుంటారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డా. శివకుమార్, భవిష్య భారత్ ట్రస్ట్ స్టేట్ మేనేజర్ బాల హనుమంతు, జిల్లా మేనేజర్ అలీ, డా. పవన్ కళ్యాణ్, ఎస్‌టిఎస్ సుంకోజి శ్రీనివాస్, పర్యవేక్షకులు అశోక్, మంగ, ఆంజనేయులు, వేద ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిధుల కేటాయింపుపై గిరిజనుల హర్షం

**బిజినేపల్లి, సెప్టెంబరు 24 ప్రభాతవార్త:** గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ ఆలయ నిర్మాణానికి నిధుల కేటాయింపు పట్ల గిరిజన నాయకులు బుధవారం హర్షం వ్యక్తం చేశారు. ఆలయ నిర్మాణానికి మూడు కోట్ల నిధులు కేటాయించడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్సీ దామోదర్‌రెడ్డి, ఎమ్మెల్యే రాజేష్ రెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆలయ నిర్మాణం కోసం జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్‌ను కలవగా వారం రోజుల్లో ఆలయ నిర్మాణంకోసం స్థలాన్ని కేటాయిస్తామని చెప్పడంపై సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాన్యా నాయక్, కిషన్ నాయక్ గోవిందు, చందులాల్, వాలియా,రామచందర్, కృష్ణా, పులియ, శ్రీను ,దసరత్ నాయక్ సక్రు,గోపాల్, రాముడు రామ్ నాయక్, హనుమాన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్న పిల్లల వైద్య శిబిరం విజయవంతం

**బిజినేపల్లి, సెప్టెంబరు 24 ప్రభాతవార్త:** పాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం నిర్వహించిన చిన్నపిల్లల వైద్య శిబిరం విజయవంతమైనది. స్వస్థనారి స్వశక్తి పరివార్ అభియాన్ వారి ఆధ్వర్యంలో చిన్నపిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించారు. జిల్లా వైద్యాధికారి డా. రవికుమార్ మాట్లాడుతూ ప్రతి మహిళ బిడ్డకు ఆరు నెలలు వచ్చేవరకు తప్పని సరిగా బ్రెస్ట్ ఫీడింగ్ ఇవ్వాలని సూచించారు. బెస్ట్ ఫీడింగ్ ఇవ్వడం వల్ల తల్లిబిడ్డకు మధ్యప్రేమానురాగాలు మెరుగవుతాయని చెప్పారు. మెడికల్ కళాశాల చిన్నపిల్లల వైద్యురాలు డా. సుష్మ చిన్నపిల్లల ఆరోగ్య జాగ్రత్తలపై వివరించారు. కార్యక్రమంలో ఎన్సిడి ప్రోగ్రాం ఆఫీసర్ డా, కృష్ణమోహన్, డా.సాయిరాంగౌడ్, డా. సత్యలక్ష్మి, డిపి వెంకటయ్య,టిహెచ్ఎన్ జాక్లీన్, నర్సింగ్ ఆఫీసర్ కదారి శాంతి, ఎంపీ ఎజిఓ బాదంరాజేశ్వర్, సూపర్‌వైజర్ సుజాత, హెల్త్ అసిస్టెంట్ గోవర్ధన్, ఏఎన్ఎం గజవర్ధనమ్మ, ల్యాబ్ టెక్నీషియన్ ఇస్లావత్ వెంకటేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన పబ్లిక్ ప్రాసిక్యూటర్ పిపిగా నియమితులైన బి. ప్రభాకర్

**నారాయణపేట, సెప్టెంబరు24 ప్రభాతవార్త:** జిల్లా ఎస్పీ కార్యాలయంలో జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్‌ని జిల్లా ఫోక్సో ప్రత్యేక కోర్టుకు నూతన పబ్లిక్ ప్రాసిక్యూటర్ పిపి గా నియమితులైన బి. ప్రభాకర్ బుధవారం మర్యాదపూర్వకంగా కలుసుకుని ఈ సందర్భంగా పూలమొక్క అందజేశారు. జిల్లా ఎస్పీ నూతన పిపిని ఆహ్వానించి అభినందనలు తెలుపుతూ భవిష్యత్తులో ఫోక్సో కేసుల విచారణలో పోలీసులు ప్రాసిక్యూషన్ విభాగం సమన్వయంతో వేగవంతమైన న్యాయం అందించేందుకు పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. పోలీస్ శాఖ ప్రాసిక్యూషన్ విభాగాల సమన్వయం ద్వారా చిన్నారులపై నేరాలను అరికట్టి బాధితులకు న్యాయం అందించడంలో కృషి చేయాలని ఎస్పీ పేర్కొన్నారు.

## బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుళ్ల వీరేందర్‌గౌడ్‌కు సన్మానం

**ఊర్కొండ, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త:** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులైన తుళ్ల వీరేందర్‌గౌడ్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. మండల బీజేపీ యువ నాయకులు బొల్లం దివాకర్‌గౌడ్ తుళ్ల వీరేందర్‌గౌడ్‌ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వీరేందర్‌గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో పార్టీ ఎదుగుదలకు ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని, రాబోయే స్థానికఎన్నికల్లో గెలుపేలక్ష్యంగా ముందుకుసాగాలని సూచించారు.

## సేవాలాల్ దీక్ష తీసుకున్న భక్తులకు నరేష్ నాయక్ విరాళం

**రాజపూర్, సెప్టెంబరు 24 ప్రభాతవార్త :** రాజాపూర్ మండలం సింగమ్మగూడ గ్రామపంచాయతీ పరిధిలోని కేశ్యా నాయక్ తండాకు చెందిన పలువురు యువకులు సేవాలాల్ మహారాజ్ దీక్ష చేపట్టారు. ఈ మేరకు బుధవారం నిర్వహించిన పూజా కార్యక్రమంలో పాల్గొన్న సభావట్ నరేష్ నాయక్ దైవదర్శనానికై బయలుదేరిన సేవాలాల్ మహారాజ్ దీక్ష చేపట్టిన యువకులకు పదివేల రూపాయలు ఆర్థికసహాయం అందజేశారు. ఆర్థిక సహాయం అందజేసేందుకు ముందుకు వచ్చిననరేష్ నాయక్‌ను సేవాలాల్ మహారాజ్ దీక్ష చేపట్టిన భక్తులు అభినందించారు. ఈ పూజా కార్యక్రమంలో తండావాసులు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిజెపి మండల కమిటీ ఎన్నిక

**వెల్దండ, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త:** వెల్దండ మండల బిజెపి పార్టీ అధ్యక్షులుగా మండల కేంద్రానికి చెందిన కుర్మిద్ద యాదగిరి ఎన్నికయ్యారు. అదే విధంగా మండల ప్రధాన కార్యదర్శిగా కంటం రవి కుమార్, మట్టవిష్ణుగౌడ్, ఉపాధ్యక్షులుగా పబ్బు లక్ష్మి, శివప్రసాద్, రాజుచారి, పెద్దయ్యగౌడ్, కార్యదర్శులుగా అరుణ్,లక్ష్మి, జంగయ్య గౌడ్, శారదమ్మ, కోశాధికారిగా మధుసూదన్ రెడ్డి, సభ్యులుగా పర్వతాలుయాదవ్, చెన్నయ్య, సిహెచ్ కృష్ణ, రాంరెడ్డి, సిహెచ్ ప్రసాద్, మొగిలియాదగిరి, కృష్ణ,బాలస్వామి, కొండలు, పెద్దయ్య, దేవేందర్ రెడ్డి తో పాటు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సింగిల్ విండో వైస్‌చైర్మన్ రాజేందర్‌రెడ్డి,మాజీఎంపీటీసీ జంగయ్య యాదవ్, గుద్దటి రామస్వామి, నూతన కమిటీని అభినందించారు.

## ఛలో మక్తల్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

### ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బొంబాయి రాములు

**దామరగిద్ద, సెప్టెంబరు 24 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 2 సంవత్సరాలు కావస్తున్న ఇంకా పెన్షన్లు పెంచలేదు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పెన్షన్లు పెంచి ఇవ్వాలని ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. వృద్ధులు, వితంతువులు, వికలాంగులు పెన్షన్ల కోసం ఎదురుచూస్తున్నారు. వారికి వెంటనే పెన్షన్లు పెంచి ఇవ్వాలని ఈ సందర్భంగా నేడు జరిగే ఛలో మక్తల్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల కేంద్రంలోని మైసమ్మ ఆలయం దగ్గర వాల్ పోస్టర్లు విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి మందకృష్ణ మాదిగ హాజరవుతున్నారని దామరగిద్ద మండలం నుండి ఎమ్మార్పీఎస్ నాయకులు తరలి రావాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బొంబాయి రాములు కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ జీకే వెంకటప్ప,ఎమ్మార్పీఎస్ మండల నాయకులు వెంకటప్ప, ఆనంద్, గజలప్ప, లక్ష్మణ్, వెంకటప్ప, తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యకరమైన సమాజాన్ని తీర్చిదిద్దాం

**-ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘువేందర్‌రెడ్డి**




మాట్లాడుతున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘువేందర్‌రెడ్డి

**వెల్దండ, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త:** మనలో ఉన్న అనారోగ్యమైన సమస్యలను ముందుగానే పసిగట్టి వాటిని గుర్తించి చికిత్స పొందినట్లయితే పూర్తిగా అనారోగ్యానికి గురికాకుండా ఐకతా ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సిఓఓసుంకిరెడ్డి రాఘువేందర్‌రెడ్డి అన్నారు. వెల్దండ మండల కేంద్రంలోని పల్లు తాండలో బుధవారం ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ రాఘవేందర్ రెడ్డి ఏర్పాటు చేసిన వన్ మేడ్ హబ్ వాహనం ద్వారా నియోజకవర్గ ప్రజలకు ఉచితంగా షుగర్, కొలెస్ట్రాల్, కిడ్నీ, లివర్‌కు సంబంధించిన వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా రాఘవేం దర్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు ఇటు వంటి వైద్యపరీక్షల ద్వారా ఎంతో మేలు జరుగుతుంద న్నారు. విద్య, వైద్యం, ఉపాధి లక్ష్యంగా ముందుకెళ్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ సభ్యులు నారాయణనాయక్, రమేష్‌నాయక్, శివతో పాటు తదితరులు ఉన్నారు.

## తెలంగాణ ప్రైవేట్ ఉద్యోగ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు



**మహబూబ్‌నగర్ సెప్టెంబర్ 24, ప్రభాతవార్త:** ఎంబీఎస్ డిగ్రీ కళాశాల మైదానంలో తెలంగాణ ప్రైవేట్ ఉద్యోగ సంఘం చేత నిర్వహించబడిన బతుకమ్మ వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మహబూబ్‌నగర్ మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్, ఎం.వి.ఎస్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. పద్మావతి, తెలంగాణ ప్రైవేట్ ఉద్యోగ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులుశ్రీగంధం రాములన్న, మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షులు డాక్టర్. వెంకట్రా ములు, రాష్ట్ర కార్యవర్గ అధ్యక్షులు డాక్టర్. టంకర్ శివప్రసాద్ యాదవ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు చెరుకు భూషణ్ గౌడ్, బండిఆనంద్, రాష్ట్ర మహిళాకార్యనిర్వక అధ్యక్షురాలుఅనిత జిల్లా మహిళా విభాగం అధ్యక్షు రాలు శ్రీవల్లి, జిల్లా సభ్యులు ఆంజనేయులు, కోమట్ల మల్లేష్ యాదవ్ పరశురాం సంతోష్ పోలీస్ రాజు, రాజేందర్, మహేష్, ప్రవీణ్ కుమార్, అశోక్‌గౌడ్, నరేష్ యాదవ్, నవీన్, సంతోష్ నాయక్, మహిళా నాయకురాలు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కల్వకుర్తి మున్సిపాలిటీకి రూ.15 కోట్లు ప్రత్యేక నిధులు

◆ అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేస్తాం ◆ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**కల్వకుర్తి, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త:** కల్వకుర్తి మున్సిపాలిటీ అభివృద్ధి పనులకు రాష్ట్ర ప్రభుత్వం రూ.15 కోట్ల ప్రత్యేక నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు నగరాభివృద్ధి సంస్థ ద్వారా ఉత్తర్వులు విడుదలయ్యాయని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా కల్వకుర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే కూచకుళ్ళ రాజేష్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని, కల్వకుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో ముందుకు తీసుకువెళ్లేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. నిధులు మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎల్లికల్ రోడ్‌లో కల్వర్ట్ నిర్మాణం రూ.1 కోటి, డిజిటల్ లైబ్రరీ భవనం రూ.1.50 కోట్లు, ఆడిటోరియం నిర్మాణం రూ.2కోట్లు, షాపింగ్ కాంప్లెక్స్ సెల్లార్ పార్కింగ్ రూ.2 కోట్లు, మహబూబ్‌నగర్ చౌరస్తా అభివృద్ధి రూ.2.50 కోట్లు, వివిధ వార్డులలో సీసీ రోడ్లు, సైడ్ డ్రైనేజీలు రూ.6.50 కోట్లుమొత్తం రూ.15 కోట్ల నిధులతో కల్వకుర్తి మున్సిపాలిటీ రూపురేఖలు మారనున్నాయని ఎమ్మెల్యే నారాయణరెడ్డి తెలిపారు. కల్వకుర్తి అభివృద్ధి కోసం పార్టీలకు అతీతంగా అందరూ కలిసికట్టుగా ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. విలేకరుల సమావేశంలో విద్యా కమిషన్ మెంబర్ చారగొండ వెంకటేష్, టీ షాట్ సీఈఓ వేణుగోపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్‌లు బృంగి ఆనంద్‌కుమార్, యెన్నం భూపతిరెడ్డి, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ సభ్యులు జిల్లెల్ల రాములు, పలువురు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారికి ప్రత్యేక పూజలు

### ఆకట్టుకున్న బతుకమ్మ



**జడ్చర్ల, సెప్టెంబరు24, ప్రభాతావార్త:** జడ్చర్ల మున్సిపాలిటీలోని పద్మావతీ కాలనీ ఫేజ్1లో దేవీశరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. బుధవారం సాయంత్రం అమ్మవారిని ప్రత్యేకంగాఅలంకరించారు. భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. అనంతరం మహిళలు బొడ్డెమ్మలు, బతుకమ్మ ఆడారు. మమ్మాయిపల్లి ప్రతాప్‌రెడ్డి అల్పాహారం ఏర్పాటు చేయగా, కార్యక్రమంలో కాలనీ మహిళలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న ఎంపీ డీకే అరుణ దంపతులు



**అలంపూర్ సెప్టెంబర్ 24, ప్రభాతవార్త;** అష్టదశ శక్తి పీఠాలలో ఐదవ శక్తిపీఠమైన శ్రీ జోగులాంబదేవి అమ్మవారి దేవి నవ రాత్రుల ఉత్సవాలలో భాగంగా బుధ వారం రోజు మహబూబ్‌గర్ ఎంపీ డీకే. అరుణ దంపతులు ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు వీరికి ఆలయ ఈఓదీప్తి ఆలయ అర్చకులు పూర్వకుంభంతో స్వాగతం పలికారు. ముందుగా బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయంలో అభిషేకం జోగులాంబ అమ్మవారి ఆలయంలో కుంకుమార్చన పూజలు చేశారు. అనంతరం ఆలయ ఈఓ దీప్తి దంపతులను శాలువతో సత్కరించారు.

## ప్రాణం ఖరీదు పది లక్షలు..?



**మొదటి పేజీ తరువాయి భాగం**

రోగి తమ దవాఖానలో చనిపోతే రెపుటేషన్ పోతుందని భావించి అంబులెన్స్‌లో వేరే దవాఖానకు తరలించే క్రమం లో బంధువులు గుర్తించి అడ్డుకోవడంతో అసలు విషయం బయటకు వచ్చింది. అప్పటికే ఎల్లప్ప మృతిచెందడంతో ఇక చేసేదేమి లేక దావాఖాన యాజమన్యాం ప్రాణానికి ఖరీదు కట్టేందుకు రంగంలోకి దిగారు. రూ.10 లక్షలు బాధిత కుటుంబ సభ్యులకు ముట్టజెప్పేం దుకు నిర్ణయించినట్లు విశ్వసనీయ సమాచారం. గతంలో కూడా ఇలాంటి సంఘటనలు జరగక పోలేదు. మెడికల్ అసోసియేషన్ సభ్యుల కుటుంబాలకు ఇలాంటి నష్టం జరిగితే సర్దుకుపోతారా అంటూ బాధిత కుటుంబ సభ్యులు మండిపడ్డారు. ఇప్పటికైనా జిల్లా కేంద్రంలో ప్రైవేట్ దవా ఖానలపై జిల్లా ఉన్నతాధికారులు దృష్టి సారించాలని కోరుతున్నారు.

## ప్రజలకు పోలీసుల పట్ల నమ్మకం కల్గించాలి

◆ పారదర్శక విధులు, సైబర్ నేరాలపై ప్రత్యేక దృష్టిని సారించాలి
◆ జోగులాంబ జోన్-7 డీఐజీ ఎల్ఎస్ చౌహాన్
◆ పీఎస్‌లు, భూత్పూర్ సర్కిల్ ఆఫీస్‌ను తనిఖీ చేసిన డీఐజీ




భూత్పూర్ పోలీస్ సర్కిల్ ఆఫీస్‌లో రికార్డులు పరిశీలిస్తున్న డీఐజీ చౌహాన్, జిల్లా ఎస్పీ డి జానకి

**భూత్పూర్, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త:** పోలీసులు విధులను పారదర్శకతతో నిర్వర్తిస్తూ ప్రజలకు పోలీసుల పట్ల నమ్మకం కల్గించాలనిజోగులాంబ జోన్-7 డీఐజీ ఎల్ఎస్ చౌహాన్ అన్నారు. బుధవారం మహబూబ్‌నగర్ జిల్లాలోని జాతీయ రహదారి-44 లపై ఉన్న మూసాపేట, జడ్చర్ల, బాలానగర్ పోలీస్ స్టేషన్లతో పాటు భూత్పూర్ పోలీస్ సర్కిల్ ఆఫీస్‌లను వార్షిక తనిఖీల్లో భాగంగా తనికీ నిర్వహించారు. ఇందులో భాగంగానే డీఐజీ ఎల్ఎస్ చౌహాన్ భూత్పూర్ సర్కిల్ ఆఫీస్‌ను తనిఖీ నిర్వహించా రు. ఈ సందర్భంగా డీఐజీ మాట్లాడుతూ పోలీసులు తమ సమ స్యల పరిష్కారం కోసం సామాన్య ప్రజలు పోలీస్ స్టేషన్లకు వచ్చినప్పుడు వారి పట్ల పోలీసులు మర్యాదపూర్వకంగా ప్రవర్తిస్తూ వారి సమస్యలను పరిష్కరించేందుకు ప్రయత్నించాలని సూచించారు. పోలీసులు క్రమశిక్షణతో సమయపాలనను పాటిస్తూ ప్రజలకు మెరుగైన సేవల్ని అందించాలని అన్నారు. 100డయల్ సేవలకు వేగంగా స్పందించి ప్రజలకు తగిన భద్రత, నమ్మకం కల్గిం చాలని, రోడ్డు ప్రమాదాలు జరిగే స్పాట్లను గుర్తించి గట్టి భద్రత చర్యలు చేపట్టాలని డీఐజీ చౌహాన్ పోలీసులకు సూచించారు. జాతీయ రహదారి-44లపై ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక దృష్టిని సారించి సాధ్యమైనంత వరకు ప్రమాదాలను నివారించాలని సూచించారు. దొంగతనాలను నివారించేందుకు నిఘా వ్యవస్థను పటిష్టపరిచాలని ,పాతనేరస్థులపై కఠిన నిఘానేర్పాటు చేయాలని సూచించారు. అక్రమ వ్యాపారాలు, నేర కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకోవాలని డీఐజీ పోలీసులను ఆదేశించారు. సైబర్ క్రైమ్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో వాటిపై సిబ్బంధి ప్రత్యేక శిక్షణ పొందుతూ ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. సాంకేతికతపై పట్టు సాధించి విధులు పారదర్శకంగా నిర్వహిం చాలని అన్నారు. డీఐజీ వెంట జిల్లా ఎస్పీ డి జానకి ఐపీఎస్, డీఎస్పీ వెంకటేశ్వర్లు, భూత్పూర్ సీఐ రామకృష్ణ, ఎస్సై చంద్రశేఖర్, జడ్చర్ల టౌన్ ఎస్సై కమలాకర్, జడ్చర్ల రూరల్ సీఐ నాగార్జునగౌడ్, మూసాపేట ఎస్సై వేణు, బాలానగర్ ఎస్సైలెనిన్ తదితరులు పాల్గొ న్నారు. పోలీస్‌స్టేషన్లు, సర్కిల్ ఆఫీస్‌ను తనిఖీ నిమిత్తం వేంచేసిన డీఐజీ ఎల్ఎస్ చౌహాన్‌ను జిల్లా ఎస్పీ పూలమొక్కతో స్వాగతించారు.



గౌరవ వందనం స్వీకరిస్తున్న డీఐజీ ఎల్ఎస్ చౌహాన్, జిల్లా ఎస్పీ డి జానకి, డీఎస్పీ

## భూత్పూర్ మున్సిపాలిటీ అభివృద్ధికి రు.15 కోట్లు

**- మంజూరు పత్రాన్ని అందజేసిన ఎమ్మెల్యే జీఎంఆర్**



ప్రొసీడింగ్ పత్రాలను మున్సిపల్ కమిషనర్ నూరుల్ నజీబ్‌కు అందజేస్తున్న ఎమ్మెల్యే జీఎంఆర్

**భూత్పూర్, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త :** భూత్పూర్ మున్సిపాలిటీ వివిధ అభివృద్ధి పనులకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి మంజూరైన రు.15 కోట్లు, కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మిన్స్ట్రే షన్ నుంచి జంక్షన్ దెవలప్‌మెంట్ కోసం మంజూరైన రు.కోటి మంజూరు ప్రొసీడింగ్ పత్రాలను బుధవారం దేవరకద్ర ఎమ్మెల్యే గవినోళ్ల మధుసూధన్‌రెడ్డి (జీఎంఆర్) భూత్పూర్ కమిషనర్ నూరుల్‌నజీబ్, సూపరిన్ టెండెంట్ నర్సింహులకు అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ నూరుల్ నజీబ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే జీఎంఆర్ చొరవ వల్ల భూత్పూర్ మున్సిపాలిటీకి నిధులు మంజూరైనట్లు తెలిపారు. ఈ నిధులతో భూత్పూర్ మున్సిపాలిటీని మరింత అభివృద్ధిపథంలో నడిపిస్తామని పేర్కొన్నారు. ఈ సంద ర్భంగా నిధుల మంజూరుకి చొరవ చూపి, కృషిచేసిన ఎమ్మెల్యే జీఎంఆర్‌కు వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లిక్కి నవీన్‌గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పద్మమ్మ, మండల యువజన కాంగ్రెస్ అధ్య క్షుడు రేకులపాటి భూపతిరెడ్డి, మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్య క్షుడు మొల్గర నర్సింహులు, ఎస్టీ సెల్ అధ్యక్షుడు హరియా నాయక్‌లతో పాటు నాయకులు బోరింగ్ నర్సింహులు, గడ్డం ఎల్లప్ప, కోరె పవన్, మాధవరెడ్డి, కరుణాకర్‌గౌడ్ పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం పత్తికి మద్దతు ధర నిర్ణయించాలి

◆ అఖిల భారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. రాము




**నారాయణపేట టౌన్, సెప్టెంబరు 24 ప్రభాతవార్త:** కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పత్తికి మద్దతు ధర పదివేల 75 రూపాయలు నిర్ణయించి అమలు చేయాలని అఖిల భారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. రాము డిమాండ్ చేశారు. బుధవారం నారాయణపేట మండలం లింగంపల్లి దగ్గర ఉన్న భాగ్యలక్ష్మి పత్తిమిల్లును సందర్శించారు. అక్కడ జరుగు తున్న కొనుగోలు విధానాలను, పత్తి రాబడిని, ప్రస్తుత రేట్లను పరిశీలించగా అధికవర్షాల వల్ల పత్తిదిగుబడి సగానికి పడిపోవడం, వరుస వర్షాల వల్ల భీమా శాతం ఎక్కువ ఉండడం వలన, ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం పత్తి దిగుమతిపై 11 ఉన్న సుంకాన్ని రద్దు చేయడం మూలంగా మార్కెట్లో పత్తి డిమాండ్ తగ్గిపోవడం జరిగిందన్నారు. ప్రస్తుతం 7500 పత్తి క్వింటాలుకు రూ.6000లు మించడం లేదన్నారు. రైతుకు మూలిగే నక్కపై తాటికాయ పడ్డట్టు కేంద్ర ప్రభుత్వ విధానాల వల్ల తీవ్రమైన నష్టానికి గురవుతుందన్నారు. ప్రభుత్వం వెంటనే కాటన్ కార్పొరేషన్ ఇండియా ద్వారా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి కేంద్ర ప్రకటించిన ధరలను అమలయ్యేటట్టు అధికారులు చొరవ చూపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత ఐక్య రైతు సంఘం, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి కాశీనాథ్, వెంకట్ రాములు, హాజీ మలాంగ్ తదితరులు ఉన్నారు.

## అన్నపూర్ణాదేవి అలంకరణలో అమ్మవారు



ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులు, ఆచారి

**వెల్దండ, సెప్టెంబర్24 ప్రభాతవార్త:** వెల్దండ మండల కేంద్రంలోని బుధవార్‌పేట ఆంజనేయ స్వామి దేవాలయంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 3వ రోజు బుధవారం అన్నపూర్ణాదేవి అలంకరణలో అమ్మవారికి ఉత్సవ కమిటీ అధ్యక్షులు బికుమండ్ల శ్రీనివాస్ తేజస్విని దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని కుంకుమార్చన చేశారు. ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర బిజెపి నాయకులు తల్లోజు ఆచారి పాల్గొని అమ్మవారికి పూజలు నిర్వహించారు. నాగర్ కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బచ్చు రామకృష్ణ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించిన దంపతులను, ముఖ్య అతిథులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. భక్తులకు అన్న ప్రసాద వితరణ గావించారు కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఆంజనేయులు, పూరి వజ్ర లింగం, పూరి ఎర్ర వజ్ర లింగం, జిల్లా మహాసభ ప్రచార కార్యదర్శి మిర్యాల రాజయ్య, పూరి రమేష్, జూలూరు ఈశ్వరయ్య, జూలూరి బాలస్వామి, ఉప్పు శ్రీనివాస్, పాలాది సంతు, జూలూరి సైదులు, కాసం అరవిందు,, పసుపుల రాఘవేందర్, విజేందర్ రెడ్డి, శశి పాల్ రెడ్డి, వెంకటయ్య, మల్లేష్, రాజేందర్ రెడ్డి, యాదగిరి, దేవేందర్, తోపాటు పలువురు నాయకులు మహిళలు భక్తులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

## బంగారు మకర తోరణం పీఠం బహుకరణ

**అలంపూర్ సెప్టెంబర్24, ప్రభాతవార్త:** దేవీ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బుధవారం రోజు జోగులాంబ దేవి అమ్మవారికి హైదరాబా దుకు చెందిన తీగల క్రాంతిరెడ్డి, లక్ష్మి, స్రవంతి అనే భక్తులు బంగారు పూతతో కూడిన మకరతోరణం పీఠమునకు తొడుగును బహుక రించారు. అని ఆలయ ఈఓ దీప్తి తెలిపారు. వీటి విలువ సుమారు 55 లక్షల రూపాయలు ఉంటుందని అన్నారు.



బంగారు తోరణమును తీసుకు వెళ్తున్న ఈవో

## ఆలమ్మ గుడిలో గీతా ప్రవచనం

**నారాయణపేట టౌన్, సెప్టెంబరు 24 ప్రభాతవార్త :** స్థానిక మహాకాళి మందిరంలో దేవీ నవరాత్రోత్సవాలను పురస్క రించుకొని విశ్వబ్రాహ్మణ సంఘం, గణేష్ ఉత్సవ కమిటీ మహంకాళి మందిరం వంశీ యూత్ అసోసియేషన్ గోపాల్ పేట్ సంయుక్త ఆధ్వర్యంలో నడుస్తున్న గీతా ప్రవచనం మూడవరోజు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వింధ్య నాయక్ దంపతులు పాల్గొన్నారు. గుడి కమిటీ సభ్యులు ఆ దంపతులతో ప్రత్యేక పూజలు చేయించి అమ్మవారి సారెను బహుకరించారు. వారి కుటుంబ సభ్యులు దామరగిద్ద రవీంద్ర నాథ్ చేత చేసిన గీత ప్రవచనాన్ని చాలా శ్రద్ధగా ఆలకించి వారిని అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కేంద్రప్రభుత్వ సహాయ న్యాయవాది రఘువీర్ యాదవ్, గుడి కమిటీ అధ్యక్షులు మోహన్‌కుమార్, వంశీ యూత్ అధ్యక్షులు చెన్నకేశవులు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## భూత్పూర్‌లో పూజ సామాగ్రి షాపును ప్రారంభించిన ఎమ్మెల్యే జీఎంఆర్



**భూత్పూర్, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త :** భూత్పూర్ పట్టణ కేంద్రంలో బుధవారం అమిస్తాపూర్‌కు చెందిన నరేష్ అనే యువకుడు ఏర్పాటుచేసిన పూజ సామాగ్రి షాపును దేవరకద్ర ఎమ్మెల్యే గవినోళ్ల మధుసూధన్‌రెడ్డి(జీఎంఆర్) ప్రారంభిం చారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లిక్కి నవీన్‌గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పద్మమ్మ, మండల కాంగ్రెస్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు హరియా నాయక్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు మొల్గర నర్సింహులు, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రేకులపాటి భూపతిరెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి లిక్కి విజయ్‌గౌడ్‌తో పాటు నాయకులు బోరింగ్ నర్సింహులు, గడ్డం ఎల్లప్ప, కోరె పవన్, తిరుపతిరెడ్డి, వడ్డె శ్రీనివాసులు, మాధవరెడ్డి, కిట్టురెడ్డి, రవీందర్‌రెడ్డి, నర్సిహులు, రాంరెడ్డి, దెంది లక్ష్మీకాంత్‌రెడ్డి, తమన్నగౌడ్, శివరాములు, కెంద్యాల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నపూర్ణ దేవి అవతారంలో దుర్గాదేవి

**దామరగిద్ద, సెప్టెంబరు 24 ప్రభాతవార్త:** దామరగిద్ద మండల కేంద్రంలోని వెంకటేశ్వర కాలంలో ఏర్పాటు చేసిన నవరాత్రులలో భాగంగా మూడవరోజు అన్నపూర్ణ దేవి రూపంలో అమ్మవారు పూజలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో జీకే వెంకటప్ప, లక్ష్మప్ప, బాలప్ప, గణేష్, అంజప్ప తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ రైస్‌ను 100 శాతం అందించాలి

**మొదటి పేజీ తరువాయి భాగం**

సమర్పించాల్సి ఉంటుం దని స్పష్టం చేశారు. ఇది సమర్పించని మిల్లర్లు సీజన్‌లో పాల్గొనే అర్హత కోల్పోతారని హెచ్చరించారు. సీఎంఆర్ రికవరీ పూర్తిస్థాయిలో జరగాలని, రికవరీలో ఎటువంటి నిర్లక్ష్యాన్ని సహించబోమని కలెక్టర్ అన్నారు. రబీ సీజన్‌కు సంబం ధించిన సీఎంఆర్ బియ్యం ప్రభుత్వానికి అందించాల్సిన డెలివరీ తక్కువగా ఉందని వ్యక్తం చేశారు. ఈ విషయంలో ఇకపై ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా మిల్లర్లు 100 శాతం వంద బియ్యాన్ని ప్రభుత్వానికి అందించేలా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశిం చారు. రాబోయే సీజన్లలో సీఎంఆర్ రికవరీ పూర్తిస్థాయి లో జరిగేలా జిల్లా స్థాయి అధికారులు కఠినంగా పర్యవేక్షించాలని సూ చించారు. మిల్లర్లు సమయానికి సీఎంఆర్ బియ్యం అందజేస్తే నాగర్ కర్నూల్ జిల్లాకు రాష్ట్రవ్యాప్తంగా మంచి పేరు వస్తుందని కలెక్టర్ గుర్తు చేశారు. జిల్లా ప్రతిష్టను కాపాడే బాధ్యత మిల్లర్లపై కూడా ఉందని తెలిపారు. సమావేశంలో మిల్లర్లు తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసు కువెళ్లగా, వాటిని పరిష్కరించే దిశగా తగిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్‌బాదావత్ సంతోష్ హామీ ఇచ్చారు. ఈ సమావేశానికి జిల్లాపౌరసరఫరాల అధికారి నరసిం హారావు, డిఎం సివిల్‌సప్లై రాజేందర్, సంబంధిత విభాగాల అధికా రులు, నాగర్‌కర్నూల్ జిల్లా వ్యాప్తంగా రైస్ మిల్లర్లు హాజరయ్యారు.



రైస్ మిల్లులను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

## రైస్ మిల్లుల ఆకస్మిక తనిఖీ

**మొదటి పేజీ తరువాయి భాగం**

రైస్ మిల్లు, లక్ష్మీనరసింహ రైస్ మిల్లులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మిల్లులలో నిల్వ ఉన్న వేలం ధాన్యం (యాక్షన్ ప్యాడీ) వివరాలను కూడా తనిఖీ చేశారు. మిల్లు యజమానులతో మాట్లాడిన అదనపు కలెక్టర్, ప్రభుత్వం నిర్దేశించిన గడువు లోగా సీఎంఆర్ డెలివరీ పూర్తి చేయాలని, లేని పక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతుల నుండి సేకరించిన ధాన్యా న్ని సకాలంలో మిల్లింగ్ చేసి ప్రభుత్వ నిర్దేశించిన ప్రమాణాల ప్రకారం సీఎంఆర్ ను పౌరసరఫరాల సంస్థకు అప్పగించాలని ఆదేశించారు. ఈ తనిఖీలు సీఎంఆర్ డెలివరీ ప్రక్రియలో జాప్యాన్ని నివారించడానికి, రైతుల ప్రయోజనాలను కాపాడటానికి ఉద్దేశించ బడ్డాయని ఆయన తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవడానికి మిల్లర్లు సహకరించాలని ఆయన కోరారు.

## లంబాడీల ఆత్మగౌరవ శాంతి ర్యాలీ

**నారాయణపేట, సెప్టెంబరు 24 ప్రభాతవార్త:** నారాయణపేట ప్రెస్‌క్లబ్‌లో బుధవారం జరిగిన సమావేశంలో ర్యాలీని సెప్టెంబర్ 29న సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. లంబాడీలు అణిచివేతకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తూ జిల్లాలో లంబాడీల ఆత్మగౌరవ శాంతి ర్యాలీ నిర్వహించాలని బంజారా జాతి పెద్దలు తండా నాయకులు విద్యార్థులు ఉద్యోగులు నిరుద్యోగులు నిర్ణయం తీసుకున్నారు. తండా పెద్దలు, సర్పం చులు, ఎంపీటీసీలు నాయక్ కార్బరీతో పాటు ముఖ్యంగా విద్యార్థు లు భారీగా పాల్గొని ఈ ర్యాలీని విజయవంతం చేయాలని సమావేశంలో పిలుపునిచ్చారు.

## అన్నపూర్ణాదేవిగా దర్శనమిచ్చిన పర్వతాపూర్ మైసమ్మ దేవత



**నవాబుపేట, సెప్టెంబరు24 ప్రభాత వార్త:** కాకర్లపాడు పర్వతాపూర్ మైసమ్మ అమ్మవారు బుధవారం అన్నపూర్ణ దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ సిబ్బంది మరియు చైర్మన్ జగన్మోహన్ రెడ్డి కార్యనిర్వహణాధికారి నర్సింలు, ఆలయ రికార్డ్ అసిస్టెంట్ గోపాల్, మల్లేష్, ధర్మకర్త మండలి సభ్యులు భక్తుల సమక్షంలో పూజా కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమంలోఆలయ సిబ్బందితో పాటు కాకర్లపాడు ప్రజాప్రతి నిధులు నరేందర్, పాశం రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## పేట శక్తిపీఠం దర్శనం పూర్వజన్మ సుకృతం : సినీ నటి ఉషశ్రీ



శక్తిపీఠాన్ని దర్శించుకున్న సినీ నటి ఉషశ్రీ

**నారాయణపేట, సెప్టెంబరు 24 ప్రభాతవార్త:** నారాయణపేట శక్తిపీఠాన్ని దర్శించుకోవడం పూర్వజన్మ సుకృతం ఎంతో సంతోష దాయకమని ప్రముఖ తెలుగు సీరియల్ సినీ నటి ఉషశ్రీ అన్నారు జిల్లా కేంద్రంలోని శ్రీసంత్ మఠ మూల మహా సంస్థానం శక్తిపీఠం ఆధ్వర్యంలో జరుగుతున్న శ్రీదేవి శరన్నవరాత్రి బ్రహ్మోత్సవాలలో మూడవ రోజు అమ్మవారు శ్రీ అన్నపూర్ణాదేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు ఈ సందర్భంగా ఉషశ్రీ ప్రత్యేక పూజలు చేసి హోమంలో పాల్గొన్నారు. సాయంత్రం జరిగిన జ్ఞానయజ్ఞం సంద ర్భంగా ప్రముఖ పండితులు శ్రీజోషిరఘు, ప్రేమాచార్యులు భక్తు లకు ఆధ్యాత్మిక ప్రవచనం అందించారు. మధ్యాహ్నం రాత్రి రెండు పూటలా వందలాది భక్తులకు అన్నదానం నిర్వహించారు .ఈ కార్యక్రమాలలో శక్తిపీఠం ట్రస్ట్ సభ్యులు ఉట్కూర్ విభావసు పురోహిత్, దోమ సుధాకర్, నంది రాజశేఖర్, కర్ని గంగాధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆలయానికి లక్ష రూపాయలు విరాళం

**అలంపూర్ సెప్టెంబర్ 24, ప్రభాతవార్త:** బాల బ్రహ్మేశ్వర స్వామి జోగులాంబ అమ్మవారి గ్రూప్ దేవస్థానం కు హైదరాబాద్ కు చెందిన మహేష్ కుమార్‌రెడ్డి, రాధికరెడ్డిలు లక్ష రూపాయల చెక్కు ను ఆలయ ఈవో దీప్తికి అందజేశారు. లక్ష రూపాయలను ఆలయ అభివృద్ధికి ఉపయోగిస్తున్నట్లు ఈవో తెలిపారు.

